
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 2 నవంబర్ 2025 14
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# గొలుసు "కట్టు కథ"



- మధ్యతరగతి కుటుంబాలే లక్ష్యాలు
- అత్యాశకు పోతే అంతే సంగతి
- తల్లిదండ్రులు వద్దంటున్న మొగ్గు చూపుతున్న యువత

సూర్య ముస్తాబాద్





ముస్తాబాద్ మండలంలో గొలుసుకట్టు వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా సాగుతోంది. మధ్యతరగతి కుటుంబాల అవసరాలను లక్ష్యాలుగా చేసుకొని కొందరు ఈ గొలుసు కట్టు వ్యాపారాన్ని సాగిస్తున్నారు.ఇందులో ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా బాగాస్వాములు కావడంతో మధ్యతరగతి కుటుంబాలు వారిని నమ్మి సులువుగా మోసపోతున్నారు.రూ. 30,000 చెల్లిస్తే సభ్యత్వంతో పాటు అంతే విలువైన వివిధ రకాల వస్తువులు ఇస్తామని,ఇతర వ్యక్తులను చేర్పించినట్లయితే ఒక్కొక్క వ్యక్తి నుండి రూ. 5000 వస్తాయని చెప్పడంతో పలువురు వ్యక్తులు వీరికి చిక్కుతున్నారు. 2లో

## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ Aలో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ Bలో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ Cలో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ Dలో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి Aజాబితాను బి ఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారిం చుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి C, క్యాటగిరి Dలలోని ఓటర్లను కేటగిరి Aకు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుంది

-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందని..కరీంనగర్ జిల్లాలో జాగృతి "జనం బాట" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. శనివారం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రజలు, సంఘాల నాయకులతో భేటీ అయి స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు ఆమె చెప్పారు. ఆర్టీసీ కార్మికుల తొలగింపులు, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో (మిగతా 2లో)

## తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సూర్య రాజన్న సిరిసిల్ల 2లో



# కరీంనగర్ వేదికగా ఒక్కటైన రెండు ట్రస్మాలు

**సూర్య కరీంనగర్**



జిల్లా కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు హోటల్ శ్వేతలో ఆర్థిక క్రమశిక్షణ, ఆదాయ వ్యయాలు,ఆర్థిక ప్రణాళికలు, పాఠశాలల నిర్వహణ సౌలభ్యత తదితర అంశాలపై వర్తన, ఎడ్యు ఫైనాన్స్ సంస్థ వారు పాఠశాలల కరస్పాండెంట్లకు సంపూర్ణ అవగాహన శిక్షణ శిబిరాన్ని అందించారు. ఈ కార్యక్రమ నిర్వహణ చేపట్టిన ట్రస్మా రాష్ట్ర కన్వీన ర్,స్కై ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వివేకాన ంద విద్యానికేతన్, అద్వైత విద్యాసంస్థల చైర్మన్ కొమ రయ్య సౌగాని మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఎవరి సహాయ సహకారాలు లేకుండా విద్యారంగ సేవే లక్ష్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రాష్ట్రంలో ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అభినంద నీయులు. పాఠశాలలో ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు, వాటిని ఏ విధంగా అధిగమించాలో పరిష్కారం దిశగా ఆలోచన చేసేందుకు కావల సిన నైపుణ్యం ఈ శిక్షణ శిబిరం అందించిం దని,అలాగే రాష్ట్రంలో మూడు గ్రూపులుగా ఉన్న ట్రస్మా ఈ రోజు కరీంనగర్ వేదికగా రెండు గ్రూపులు ఒకటయ్యాయని,త్వరలోనే మూడవ గ్రూపు కూడా కలిసి ట్రస్మా రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షిస్తూ, ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాదుల మధు సూదన్ (ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్), సౌగాని అనుదీప్ అద్వైత డైరెక్టర్),వి నరేందర్ రెడ్డి, కె. అనంతరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి(వేదం స్కూల్స్, భైంసా),ఎ. బుచ్చి రెడ్డి, వి. లింగయ్య, కె.చెన్నప్ప,పి. ఫాతిమారెడ్డి, ఎం. నగేష్ రెడ్డి,ఎస్. ముత్తయ్య,మాజీద్, లియాఖత్ అలీ,సిహెచ్ వెంకటేశ్వర్లు, రామా రావు, ఉపేందర్, రాజు, క్రాంతి, సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణ, ఎం. ఎం. శశి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు తో అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేయాలని సూచించారు. విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు 30 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాల నుండి 4.5 కోట్ల నిధులను ఆర్బిఐ వెనక్కి తీసుకుందని మళ్లీ ఆ బ్యాంకు ఖాతాలలోకి నిధులు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించిన బ్యాంకు ఖాతాల వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన

**సూర్య, హుజురాబాద్**




పిల్లలకు వచ్చే ఎలాంటి ఆపదనైనా పరిష్కరించడానికి అవసరమైన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పట్ల శనివారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన 1098 పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్గన పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి. తిరుమల, ఆసియా, ఈశ్వర్ రెడ్డి, నందం, సానిటరి ఇన్స్పెక్టర్ బి. కిరణ్, సుధీర్, సోషల్ వర్కర్ రమేష్, కేసు వర్కర్స్ సాయి కిరణ్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. కాగా అనంతరం ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ శనివారం హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్యకు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, కోసిన పంటలు ఆరబోస్తే వర్షానికి కొట్టుకుపోయాయని, చాలాచోట్ల తడిసి ముద్దయ్యాయని, వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖో-ఖో ఛాంపియన్షిప్ పోస్టర్ ఆవిష్కరించిన డిసిపి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈనెల 7 8 9 తేదీలలో పెద్దపెల్లిలో నిర్వహించే తెలంగాణ ఇంటర్ డిస్టిక్ 58వ ఖో-ఖో ఛాంపియన్షిప్ పోస్టర్ ను శనివారం పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.కరుణాకర్ ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అవకాశాలను అందిపుచ్చుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని అన్నారు. క్రీడలతో ప్రో త్సాహకాలతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం ఈ పోటీలకు హాజరుకావాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ కు జిల్లా ఖో ఖో సంఘం తరపున ఆహ్వానం అందజేశారు. ఈ పోటీలలో 11 పురుషుల జట్లు, పది మహిళా జట్టు లు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఖో - ఖో సంఘం అధ్యక్ష కార్య దర్శులు డాక్టర్ వేల్పుల కుమార్, టి.లక్ష్మయ్య పెద్దపెల్లి జిల్లా పెటా సంఘం అధ్యక్షు లు డాక్టర్ వేల్పుల సురేందర్, ఖో-ఖో సంఘం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ భూపెల్లి నారాయణ లు పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి

**-కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా హుజురాబాద్ నియోజవర్గ పరువు తీస్తున్నాడని, జూబ్లీహిల్స్ లో దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తుఫాను కారణంగా నష్టపో యిన పలు ప్రాంతాలను ఆయన పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ కు సంబంధించిన వ్యక్తులతో చిట్ చాట్ కార్యక్రమం పెట్టి, లేని వ్యక్తులను జూబ్లీహిల్స్ లో ఉన్నట్టుగా బోగస్ ప్రచారాలు చేస్తున్నాడని, ప్రచారం చేయాలి కానీ మరి రాజకీయాల్లో ఇంత దిగజారుడు రాజకీయం పనికిరాదని అన్నారు. జూబ్లీహిల్స్ లో యువత నవీన్ యాదవ్ కు మద్దతు ప్రకటిస్తూ ఆయన సోషల్ మీడియానే చెప్తుందని, ఇది చూసైన కౌశిక్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. హుజురాబాద్ వేదికగా చస్తా అని బ్లాక్ మెయిల్ రాజకీయాలు జూబ్లీహిల్స్ లో పని చేయవు అని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గొలుసు కట్టుకథ

(మొదటి పేజి తరువాయి)

**- ఖరీదైన హొటలలో సమావేశాలు...**



సామాన్య ప్రజలను బురిడి కొట్టించడానికి ఖరీదైన హొటలలో సమావేశాలు ఏర్పాటు చేస్తారు. సూటు బూటు వేసుకొని కొందరు వ్యక్తులు ప్రజలని తమ మాయమాటలతో మభ్యపెట్టి తమ ఖాతాలలో లక్షల రూపాయలు జమైనట్లు చెపుతుంటారు. దీంతో పలువురు యువకులు తల్లిదండ్రులు వద్దన్న ధనాన్ని వారికి చెల్లించడంతోపాటు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

**- మధ్యతరగతి కుటుంబాలే లక్ష్యం...**

ఈ వ్యాపారంలో అందరిని చేర్చుకోవడం లేదని,చదువు లేని వారిని ,పేదవారినే మాత్రమే చేర్చుకుంటారు. ఎందుకంటే వీరిని తొందరగా మభ్యపెట్టవచ్చు. అలాగే తమకు ఇప్పటికే కమీషన్ల రూపంలో రూ.లక్షలు వస్తున్నాయని.. మీరు కూడా కూడా సంచాలాపాదించుకోవచ్చని చెబుతారు. అంతేగాక ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాలలో చాలా మంది ఈస్కీమ్‌లో చేరినట్టు సమాచారం.

## తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్‌తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ,పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ల, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుంది

(మొదటి పేజి తరువాయి)




జరిగిన మరణాలు, మానకొండూరు ప్రాజెక్టు పూర్తి కాకపోవడం, రోడ్ల పనులు ఆలస్యమవడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.రైతులు వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రాంతాల్లో ఎకరానికి రూ.50,000 చొప్పున పరిహారం చెల్లించాలని కవిత కోరారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో కరీంనగర్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా ఐటీ రంగంలో పెట్టుబడులు పెంచాలని సూచించారు. కరీంనగర్ అభివృద్ధి, సమాజ సమానత్వం, యువతకు అవకాశాలు కల్పించడమే జాగృతి ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు.

# సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

## - మహిళలు విద్యార్థులకు జిల్లా ఎస్పీ భరోసా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలు విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పిలుపుని చ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రక టన విడుదల చేస్తూ గడిచిన 10 నెలలలో మహి ళలను వేధిస్తున్న పోకిరిలపై 27 కేసులు, 35 పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడిం చారు. మహిళలు విద్యార్థినిలు అభద్రతా భావాని కి గురైనా, ఎవరైనా వేధిస్తున్నా భయప డవద్దని, నిర్భ యంగా పోలీసు లకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ భరోసాని ఇచ్చారు. సోషల్ మీడియాలో



వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని అపరిచి తులతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచిం చారు. జిల్లాలో మహి ళలు విద్యార్థినుల భద్రతకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. షీ టీంల ద్వారా ఎప్పటికప్పుడు చట్టాలపై అవగాహన కలి గిస్తూ మహిళలను చైతన్యం చేస్తున్నామన్నారు. మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురైతే షీ టీమ్ నెంబర్ 87126 56425కు పిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

**సూర్య.ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కెరీర్ అవగాహన, సానుకూల దృక్పథం పెంపొందిం చేందుకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహిం చారు. ప్రిన్సిపాల్ దేవరాజం ఆధ్వర్యంలో జరి గింది. కళాశాల పూర్వ విద్యార్థి కడగండ్ల తిరుపతి విద్యార్థులకు స్ఫూర్తిదాయక ప్రసంగం అందిం చారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవా లని, క్రమశిక్షణ, పట్టుదల, కృషి విజయానికి మంత్రాలని అన్నారు. విజయం ఒక్కరోజులో



రాదు,నిరంతర శ్రమ, నిబద్ధతతోనే సాధ్యమవు తుంది. అపజయాలను భయపడకుండా ప్రతి సారి కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి" అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. తిరుపతి తన అనుభవాలను పంచుకుంటూ, ఈ కళాశాలే తనకు జీవిత పునాది వేసిందని, ఇక్కడ నేర్చుకు న్న విలువలు తన వృత్తి జీవితంలో దిశానిర్దేశం చేశాయని చెప్పారు. ప్రిన్సిపాల్ దేవరాజం విద్యా ర్థులకు సమయపాలన, క్రమశిక్షణ ప్రాముఖ్య తను వివరించారు. "సమయం విలువైనది అనిబీ దానిని సద్వినియోగం చేసుకునే వారు జీవితంలో ఎప్పుడూ వెనుకబడరు. ప్రతి విద్యార్థి లక్ష్యపూర్వ క దృక్పథం కలిగి ఉండాలి" అని సూచించారు. విద్యార్థులు సమాజంలో జాగ్రత్తగా, బాధ్యతాయు తంగా వ్యవహరించాలని, తల్లిదండ్రులు, అధ్యా పకుల ఆశలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఆంగ్ల అధ్యాపకుడు శ్రీనివాస్ విద్యార్థులకు



కెరీర్‌లో విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలు, వ్యక్తిత్వ అభివృద్ధి అంశాలను వివరిం చారు. ఆయన మాట్లాడుతూ, "ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచన, సమర్థమైన కమ్యూనికేషన్ స్కిల్స్, క్రమశిక్షణ ఇవన్నీ వ్యక్తిత్వాన్ని నిర్మించే ప్రధాన స్తంభాలు" అని పేర్కొన్నారు. కెరీర్ ఎంపికలో స్పష్టతతో ముందుకు సాగి, నిరంతర అభ్యాసం ద్వారా తమ సామర్థ్యాన్ని పెంపొందిం చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇతర అధ్యాపకులు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలపై సూచనలు అందించారు. ప్రిన్సిపాల్ తిరుపతిని అభినందించారు.

# మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## - సీనియర్ సివిల్ జడ్జి రాధికా జస్వాల్

**సూర్య సిరిసిల్ల టౌన్**

న్యాయస్థానాల్లో కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా రాజీ మార్గమే రాజమార్గం ద్వారా కేసుల సంఖ్య తగ్గించేందుకు ఈనెల 15న తలపెట్టిన మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధికా జస్వాల్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల కోర్టు ఆవరణలో పోలీస్ శాఖ తో సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్ సమావేశమయ్యారు. ఈనెల 15న సిరిసిల్లలో జరిగే మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా రాజీ పడే కేసుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాధిక జస్వాల్ మాట్లాడుతూ కోర్టులలో కేసుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటిని తగ్గించే దిశగా ఈ నెల 15న మెగా లోక్ అదాలత్ చేపట్టినట్లు తెలిపారు. రాజీవ్ పడే కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయస్థానాల చుట్టూ తిరిగి డబ్బు సమయం వృధా చేసుకోకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని రాధికా జస్వాల్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సృజన,మేఘన,లోక్ అదాలత్ సభ్యులు చింతాజి భాస్కర్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బిజెపి ప్రభు త్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యల్ని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవితంలో ఇండియా పాకిస్తాన్ పై ఒక బాంబు వేయలేదని, మోడీ వల్ల ఏది కాదని మాట్లాడడాన్ని నిరసిస్తూ బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక గౌరవ ప్రాధమైన హోదాలో ఉండి భారత సైన్యాన్ని కించపరుస్తూ మాట్లాడ డం సిగ్గుచేటన్నారు. దేశమంతా పాకిస్తాన్ పై జరిగిన యుద్ధాన్ని కళ్ళకు కట్టినట్లు చూశారని రేవంత్ రెడ్డికి మాత్రం ఏ మాత్రం కల్పించలేద అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్లకు ఎలాంటి దేశ భక్తి లేదని,నర నరాల్లో జీర్ణిం చుకున్న దేశభక్తి కేవలం బిజెపి వాళ్లకే ఉంటుందని అన్నారు. భారతదేశ గౌరవాన్ని ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పల్లికొండ నరసయ్య, ఆంకా రపు రాజు,ప్రధాన కార్యదర్శిలు కొండ నరేష్,మెరుగు శ్రీనివాస్, కోశాధికారి ఇజ్జపురి మురళి,కార్యదర్శులు సూరం వినయ్,దేవరాజు,కోడం రవి,అధికార ప్రతినిధులు మోర రవి,దూడం సురేష్,లాగాల భాగయ్య, దేవేందర్ రెడ్డి, గాలి శ్రీనివాస్,వేముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ముగ్గురు అరెస్ట్

## - సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ వెల్లడి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తల్వార్లతో సంచరిస్తూ,శాంతి భద్రతల కు విఘాతం కల్గించి, ప్రజలను భయ భ్రాంతులకుగురి చేసిన ముగ్గురు వ్యక్తు లపై కేసు నమోదు చేసి రిమాండుకి తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని సుంద రయ్య నగర్ సిక్కు వాడకు చెందిన బుర్వాని నర్సింగ్ (39), బుర్వాని రాజేష్ సింగ్ (32), గోపాల్ సింగ్ (51) అనే ముగ్గురు వ్యక్తులు పెద్దపెద్ద తల్వార్లు పట్టుకొని గట్టిగా అరుచుకుంటూ నడిరోడ్డుపై ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని సిఐ తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి మూడు తల్వార్లు స్వాధీనం చేసుకున్నామని, నిందితులను రిమాండ్‌కు తరలించామని సిఐ తెలిపారు. శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.

# నేడు సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్లు

- ప్రారంభించేందుకు రానున్న ఎమ్మెల్యే
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాస్కర్ రెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**

నేడు (ఆదివారం) మండలంలోని తాళ్లపల్లి గ్రామ సమీపంలో గల పత్తి మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలును ప్రారంభం చేసేందుకు మాన కొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. రైతులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రుణాలను సద్వినియోగం చేసుకోని అభివృద్ధి సాధించాలి

- ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్ పర్సన్ రోండ్ల తిరుపతి రెడ్డి
- దీర్ఘకాలిక రుణాలు రూ. 36.50లక్షల అందజేత

**సూర్య. ఇల్లంతకుంట**

రైతులు రుణాలను సద్వినియోగం చేసు కోని, అభివృద్ధి సాధించాలని ఇల్లం తకుంట ప్యాక్స్ చైర్పర్సన్ రోండ్ల



తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం కార్యాలయం ఆవరణలో దీర్ఘకాలిక రుణాలను రూ.30లక్షల 50వేలను అందజేశారు. రహీంఖాన్ పేటకు చెందిన ఏనుగుల హరికృష్ణకు రూ.6లక్షలు, వల్లంపట్లకు చెందిన జీడికంటి మోహన్‌కు రూ.6లక్షలు,అనంతగిరికి చెందిన రెడ్డి కృపాకర్ రెడ్డి రూ.5 లక్షలు, కందికట్కూరుకి చెందిన రాచకొండ చంద్రయ్యకు రూ.5.5లక్షలు, రంగాపేట కు చెందిన మాంధాటి కొమురయ్య రూ. 6 లక్షలు, ఆరెపల్లె కు చెందిన యాస చంద్రయ్య రూ.8 లక్షల చెక్కులను అందజేశారు. దీర్ఘకాలిక రుణాలు 1534.10కోట్లు, స్వల్పకాలిక రుణాలు 1738.19 కోట్లు మొత్తం రూ.ముప్పై రెండు కోట్ల డెబ్బై ఇరవై తొమ్మిది వేలను ఇప్పటివరకు ఇచ్చిన ట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఇఓ చిట్టీ రవీందర్ రెడ్డి, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# మెడిసిన్‌లో సీటు సాధించిన నిఖితకు సన్మానం

**సూర్య.ఇల్లంతకుంట**

మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొంగోని సత్యనారా యణ కుమార్తె నిఖిత మొదటి ప్రయత్నంలోనే మెడిసిన్‌లో సీటు పొందిన సందర్భంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో గౌడ సంఘం లో స్పోర్ట్స్ క్లబ్ అధ్యకులు మామిడి రాజు ఆధ్వర్యంలో ఘనంగా శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొయ్యడ రాజయ్య,సంఘ సభ్యులు సుధగోని నాగేందర్, అంతటి రమేష్, కొయ్యడ చంద్రం, కొయ్యడ భాస్కర్,ముత్యం మల్లయ్య,అంతటి రాజయ్య, అంతటి బాలయ్య, బండారి దేవయ్య, అంతటి పర్సారం,కొయ్యడ రాము, బండారి శ్రీనివాస్, ఒల్లాల రాజు,అంతటి శ్రీకాంత్,చల్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

**సూర్య జగిత్యాల**

మహిళ, పిల్లలు,దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆద్వర్యంలో జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో ఏర్పాటు చేసిన రెండు అంగన్వాడి కేంద్రాలను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు ప్రీ ప్రైమరీ విద్యకు దూరం కాకూడదు అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పిల్లలకు మంచి దుస్తులు, పోషక ఆహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రము లోని అతిపెద్ద డబల్ బెడ్ రూం కాలని అర్బన్ హౌసింగ్ కాలని అని ఇది పేద మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల సాకారం చేయటం ఆనందదాయకం కానీ వసతుల కల్పన కొంత సమయం పడుతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పనిచేసి డిసెంబర్‌లోనే 34 కోట్లను మంజూరు చేయటం




జరిగింది అన్నారు. ఇంకా 859 ఇండ్లు మిగిలి ఉన్నాయి..అర్హులు అందరికీ డబల్ బెడ్ రూం ఇండ్ల ను పంపిణీ చేస్తామని అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల కు ప్రజా వాణి లో దరఖాస్తు చేసుకొనే వారికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తే అధికారులకు ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. అర్బన్ హౌసింగ్ కాలనిలో మౌలిక వసతులు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తున్న అన్నారు. తాగు నీటి ఇబ్బంది కలగకుండా 14 లక్షల లీటర్ల నీటి ట్యాంక్ నిర్మాణం చేయటం జరిగిందనీ,15 లక్షలతో రోడ్లకు ఇరు వైపుల లైటింగ్ పెట్టడం జరిగిందన్నారు. జగిత్యాలకు 62.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయనీ,అర్బన్ హౌసింగ్ కాలనిను జగిత్యాల పట్టణంలో కలపి గెజిట్ రావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్, సిడిపిఓ మమత,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అడువల లక్ష్మణ్, చెట్పల్లి సుధాకర్, దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్, కోరే గంగమల్లు, క్యాదసు నవీన్, తొలిప్రేమ శ్రీనివాస్, పోతునుక మహేష్, ఆరుముల్ల పవన్, రామగిరి రమేష్, స్వామి, ఖలీల్, రాజు, గంగాధర్, అధికారులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు - ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్



జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బీ లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డీ లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి A జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి C, క్యాటగిరి D లలోని ఓటర్లను కేటగిరి A కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా కేటగిరి A ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించి కేటగిరి C, Dలను కేటగిరి A కు అనుసంధానం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం

### - సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభమయ్యేలా కృషి - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శ రైతులు గల లక్ష్మీ పూర్ ఎఫ్‌పిఓ జిల్లాకే ఆదర్శం అన్నారు. లక్ష్మీపూర్ సీడ్ ప్రాసెస్ కేంద్రం దాదాపు పూర్తి అయింది అని కొంత నిధుల సమస్య తో



ఆలస్యం అయింది అని సీడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ అన్వేష్ రెడ్డి దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మక్కలు మద్దతు ధర 2400 ఉందని బ్రోకర్లను నమ్మి మోస పోవద్దని అన్నారు. అకాల వర్షాలు రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నా జగిత్యాల నియోజకవర్గంలో అత్యధిక సామర్థ్యం గోదాంల ఏర్పాటు, మార్క్ ఫెడ్, ఎఫ్‌సిఐ, వేర్ హౌస్ గోదాంలతో యూరియా కొరత లేకుండా కృషి చేయటం జరిగింది.ఈజిఎస్ ద్వారా గోదాంలు ఏర్పాటు చేసుకోవాలని రైతులను, ఎఫ్‌పిఓ సభ్యులను కోరారు. మాక్స్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తన వంతుగా కృషి చేయటం జరిగింది అని కొంత ఆలస్యం అవుతుందని మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు కృషి చేయటం జరిగింది అన్నారు. ఫెర్టిలైజర్, విత్తనాలు, ఎరువులు కూడా ఎఫ్‌పిఓ ద్వారా కొనుగోలు చేసి గోదాంలో నిల్వ చేసి అమ్మడం ద్వారా నాణ్యమైన విత్తనాలు ఎరువుల రైతులకు లాభం కలుగుతుందని అన్నారు.



జగిత్యాల రైతు బజార్, చల్గల్‌లో మామిడి మార్కెట్, 4.5 కోట్ల తో బీట్ బజార్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌తో రైతులకు మేలు కలుగుతుందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనీ, కొత్త కొత్త పంటల సాగు ఆలోచన చేయాలని, పండిన ధాన్యం మార్కెటింగ్ చేయటం ద్వారానే రైతులకు లాభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మెన్‌లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, మాక్స్ ఛైర్మెన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ గంగన్న, నాయకులు చెరుకు జాన్, బాల ముకుందం, లక్ష్మణ్, మల్లారెడ్డి, నారాయణ రెడ్డి, సత్తిరెడ్డి, చంద్ర రెడ్డి, రాజిరెడ్డి, రత్నాకర్ రెడ్డి, రవి, రాజేష్, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల స్థాయి ఎస్జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల అర్బన్ మండల స్థాయి ఎస్జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలను ఈ నెల 3 న ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో డి. చంద్రకళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్ డిస్కస్‌లను నిర్వహిస్తామన్నారు. జగిత్యాల అర్బన్ మండల పరిధిలోని క్రీడాకారులు తమ పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్‌తో ఉదయం 9 గంటలకు ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని సూచించారు.

## దళిత ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు

**సూర్య జగిత్యాల అర్బన్**



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీకీ జగిత్యాల జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్, జగిత్యాల జిల్లా నాయకులు నక్క సతీష్, నియోజకవర్గ ఇన్చార్జి బొల్లారం దివాకర్,జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరు సురేందర్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్

**సూర్య గొల్లపల్లి**



లిగొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్)-గొల్లపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజు ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమా సంతోష్ మాట్లాడుతూ మొంథా తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తడిసిన ధాన్యన్ని కూడా కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. అలాగే తూకం వేసిన ధాన్యన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు..ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ జలందర్,రాపల్లి సర్పంచ్ నల్ల శ్యామ్,ఇశ్రాజపల్లి మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో పంటలు సాగు చెయ్యాలి

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అను కార్యక్రమంలోని బాగంగా పొలాస పరిశోధన స్థానం వారు అందచేసిన జె.జి.యల్.24423 రకాన్ని సాగుచేసిన దాసరి రాములు వరి పొలాన్ని సందర్శించి క్షేత్ర దినోత్సవంని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాములు జె.జి.యల్.24423 రకం బాగుంది అని దిగుబడి బాగా వస్తుంది అని తెలిపారు. అదే విధంగా తన తోటి రైతు సోదరులకు ఈ రకాన్ని కోసిన తరువాత ఇస్తాను అని మరియు తన పొలములోనే యాసంగికి సాగుచేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.పి.స్పందన, డా.కే.స్వాతి, యన్.సుమలత, వై.స్వాతి, శాస్త్రవేత్తలు, ఏ.ఓ.నాగమణి,ఏ.యి.ఓ. నరేష్, రైతులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

**సూర్య ఎండపల్లి**



మండలం లోని ముంజంపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం రాత్రి దుండగులు బీభత్సం సృష్టించారు. గుడిలో ఉన్న సుమారు 50,000 విలువైన బంగారు పూస్తే మట్టెలు మాయం చేశారు. సమాచారం అందుకున్న బసంత్ నగర్ ఎస్సై శ్రీధర్, ఎండోమెంట్ అధికారులు శరత్,శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. కాగా,భక్తులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 2 నవంబర్ 2025 5


# అక్టోబర్ మాసంలో 3,56,627 టన్నుల బొగ్గు ఉత్పత్తి

## -సమిష్టి కృషితో నిర్దేశిత బొగ ఉత్పత్తి లక్ష్యాలను సాధిద్దాం -ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధిలోని బొగ్గు గనులు గత నెల అక్టోబర్ మాసంలో 3,96,400 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 3,56,627 టన్నులతో 90 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఉద్యోగులు, అధికారులు కలిసి కట్టుగా రక్షణతో పని చేసి 90 శాతం ఉత్పత్తి సాధించడం అభినందనీయమని అన్నారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యానికి వస్తే అక్టోబర్ మాసాంతానికి 25,01,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 22,75,247 టన్నులతో 91 శాతం వార్షిక ఉత్పత్తి సాధించిందని పేర్కొన్నారు. రామగుండం ఏరియా-1 లో ఇప్పటి వరకు 1912 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలి డేషన్ అవగా 1648 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించడం జరిగిందని చెప్పారు. అదే విధంగా 145 మంది ఉద్యోగులు రూ.25 లక్షల చొప్పున ఒకేసారి డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 14 మందికి ఎంఎంసి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇవ్వటం జరిగిందని, ఇప్పటి వరకు ఏరియాలో మొత్తం 1807 మందికి లబ్ది చేకూరిందని జిఎం చెప్పారు. దీపావళి సందర్భంగా ప్రతి ఉద్యోగికి పిఎల్ఆర్ బోనస్ క్రింద రూ.1,03, 000 ఇవ్వడం జరిగిందని, కాంట్రాక్ట్ ఉద్యోగుల కు కూడా ఈసారి రూ.5,500 లు 2600 మందికి ఇవ్వడం జరిగిందని చెప్పారు. స్పెషల్ ఇన్సెంటివ్ రూపంలో రూ.1.43 కోట్లు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఏడాది అందించే మెరిట్ స్కాలర్ షిప్, ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ క్రింద నీట్ లో ర్యాంక్ లు సాధించి ఎంబిబిఎస్ లో సీటు సాధించిన ఆర్జీ-1 ఉద్యోగుల పిల్లలకు ముగ్గురికి రూ.16 వేలు చొప్పున ప్రతి సంవత్సరము చదువు పూర్తి అయ్యే



ంత వరకు అందించటం జరుగుతు ంది తెలిపారు. గత నెల 23న జిడికె-11 ఇంక్లైన్ గని లో సి2బి ప్యానల్, 1 సీమ్ నందు డీ పిల్లరి ంగ్ ప్యానల్ ను ప్రారంభించడ ం జరిగినది పేర్కొన్నారు. క్యాడర్ స్కీం క్రింద 42 మందికి ప్రమో షన్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగినదని, టైమ్ రేటెడ్ ఉత్తర్వులు ఇవ్వడానికి పరిశీలనలో ఉన్నట్లు చెప్పారు. సింగరేణి రామగుండం ఏరియా -1 పరిధిలో స్వంత ఇంటి నిర్మాణం కొరకు రూ.10 లక్షల రుణం తీసుకున్న 669 మంది ఉద్యోగు లకు మూడు కోట్ల పదియేడు లక్షల యాభై వేల రూపాయల వడ్డీని సంస్థ చెల్లించినట్లు పేర్కొన్నా రు. ఉద్యోగులు, అధికారులు సమిష్టి కృషితో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిఎం లలిత్ కుమార్ కోరారు.

## సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకం

**- ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని, వారు నిత్య సమాజసేవకులని మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య లు అన్నారు.శనివారం సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ ను మొట్లపల్లిలోని వారి నివాసంలో పరామర్శించా రు.ఇటీవల రమేష్ కాలికి తీవ్ర గాయమై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కాలుకు సర్జరీ చేసుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, గాజనవేన సదయ్య లు పాత్రికేయుడు రమేష్ ను అతని ఆరోగ్య స్థితిగతు లను అడిగి తెలుసుకొని ఆరోగ్య రీత్యా త్వరగా కోరుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ ప్రజలకు వాస్తవాలను అందించడం,ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడం,ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం, సమాజ అభి వృద్ధికి దోహదపడటం,వారు సమాజంలో మార్పు తీసుకు రావడంలో సహా యపడుతూ ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు.వారితో పాటు పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ పాత్రికేయులు బాల శివప్రసాద్,మేకల మల్లేష్ యాదవ్, బోయిని సందీప్, ఎండి హాజీ ఉన్నారు.

## వాయు సేనలో చేరేందుకు అవగాహన సదస్సు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారత వాయుసేనలో చేరేందుకు ఉండే అవకాశాలపై అవగాహన సదస్సును ఈ నెల 4వ తేదీన బంధం పల్లి లోని స్వరూప గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ కమాండింగ్ ఆఫీసర్ భర్తీ అధికారి (ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రం) ఈ కార్యక్రమంలో పాల్గొనే యువతకు భారత వాయుసేనలో చేరడం ఎలా వాయుసేనలో అవకాశాలు ఎలా ఉంటాయి, పరీక్ష విధానం,సిలబస్ ,పూర్తి సెలక్షన్ గురించి అభ్యర్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. నాలుగవ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, 16 సంవత్సరాల వయసు నుండి 21 సంవత్సరాల వయసు ఇంటర్మీడియట్ చదువుతున్న, ఆపై చదువు పూర్తి చేసుకున్న పురుష, మహిళ అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకై ఫోన్ నెంబర్లకు 99497259 97, 8333044460 సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు

**- పట్టణ రూపు రేఖలు మార్చడమే లక్ష్యం**

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పని చేస్తు న్నామని, ఇందులో భాగంగా పట్టణ అభివృ ద్ధికి గాను మరో 15 కోట్లు మంజూరు అయ్యాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ శాఖ జీవో నెం. 566 ను జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుల్తానాబాద్ పట్టణం పై సవతి తల్లి ప్రేమ చూపించారని అన్నారు. అభివృద్ధిలో పట్టణం ఎంతో వెనుకబడి పోయిందన్నారు. తాను పక్కనే ఉన్న శివపల్లి గ్రామంలో పుట్టినప్పటికీ, సుల్తానాబాద్ ప్రజల్లో ఒకరిగా ఇక్కడే పెరిగి చదువుకున్నానని చెప్పారు. అందుకే పట్టణం రుణం తీర్చుకునే ందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. 15 కోట్ల రూపాయలతో పట్టణంలో ఇంటర్నల్ రోడ్లు, జెంక్షన్ లు,డ్రైనేజీలు, కల్వర్టులు, విలీన గ్రామాల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు చెప్పారు. కోరగానే నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, మున్సి పల్ శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు తనకు అండగా నిలవాలని, మరిన్ని నిధులను సమీకరించి అభివృద్ధి పనులు చేపడతానని ఎమ్మెల్యే అన్నారు.

## పశులను రోడ్లపై వదిలి పెట్ట రాదు

**- పశువుల యజమానులకు మంథని మున్సిపల్ వారి చివరి ప్రకటన**

**సూర్య మంథని**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని పురపాలక సంఘం పరిధిలోని పశువులను రోడ్లపై వదిలిపెడితే వాటి యజమానులకు భారీగా జరిమానా విధించబడుతుందని మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. పశువులను రోడ్ల పై వదిలి పెట్టడం వలన అనేక రకాల ప్రమాదాలు జరుగుతున్నట్లు, ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కావున యజమానులు తమ పశువులను ఇంటి ఆవరణలో కట్టి వేసుకోవాలని, లేనియెడల10,000 రూ, జరిమానా విధించి,హ్యాండ్ టు సర్వే స్వచ్ఛంద సంస్థ ద్వారా గోశాలకు పశువులు తరలించబడతాయని మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ తమ చివరి ప్రకటనగా హెచ్చరించారు.




## కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

**సూర్య - సుల్తానాబాద్**



కార్తీక మాసం శుక్లపక్షం ప్రబోధిని ఏకాదశి పంచరత్నాలలో భాగంగా శనివారం మొదటి రోజున స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణ లోని శ్రీ సాంబశివ ఆలయంలో ప్రబోధిని ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కార్తీక జ్యోతితో నగర సంకీర్తన జరిపారు. ఈ సందర్భంగా అర్చకులకు భక్తులు దీపదానాలు చేశారు. ఆలయ అర్చకులు పారువెల్ల రమేష్, సాయి ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పల్లా మురళీధర్, డైరెక్టర్ ముస్త్యాల శ్రీదేవి రవీందర్, శ్రీ శివాలయం కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ, అర్చకులు వల్లకొండ మహేష్, ఓదెల దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ కూకట్ల ఓదెలు, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఓదెల దేవస్థానం డైరెక్టర్ సామల యమున దంపతులకు శ్రీ సాంబ శివ ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**సూర్య ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన మాజీ పాక్స్ చైర్మన్ పీర్ మహ్మద్ అనారోగ్యంతో పరమాపదించగా శనివారం రోజున వారి కుటుంబ సభ్యులను నంది మేడారం పాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి పరామర్శించారు.ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూ రు లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ మిట్ట తిరుపతి,నాయకులు పాక వెంకటేశం, మంద శ్రీనివాస్,ఆవుల శ్రీనివాస్, అమరిపెల్లి నారాయణ ,నూరేళ్ళ చిన్న లచ్చయ్య,కన్న భూమన్న ఉన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మొంథా తుఫాన్ వల్ల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీకి వినతిపత్రం అందజేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహించి ఎకరానికి 40,000 నష్టపరిహారం అందజేయాలని, ధాన్యంలో కోతలు లేకుండా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని, రైతులకు ఉచితంగా ఎరువులు విత్తనాలు అందజేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం అందించే వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, అమరగాని ప్రదీప్, ఎస్. మహేందర్, బెజ్జంకి దిలీప్, రాజమహంత కృష్ణ, పెంచాల సంతోష్, కుక్క వంశీకృష్ణ, కందుల శ్రీనివాస్, ఉప్పు కిరణ్, గుర్ల వెంకటేష్, కుమార్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎ జిఎం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు అక్టోబర్ నెలలో నిర్దేశించిన 1.63 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.14 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

**సూర్య కరీంనగర్ రూరల్**

గత రెండు రోజుల క్రితం మెంథా తుఫాన్ కారణంగా మండలంలోని అకాల వర్షం వల్ల రైతులు పండించిన వరి, మొక్కజొన్న, ప్రత్తి ఇతర పంటలకు తీవ్ర నష్టం కలిగినది. ఈ నష్టం వల్ల ఐకెపి, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం మరియు కోతకు వచ్చిన పొలాల పడి పోవడం వల్ల ధాన్యం రాలిపోయినవి ఈ కారణంగా నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారాన్ని ఇప్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము

**- తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**
**మాడిశెట్టి సంతోష్ కుమార్**
**కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు**

కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన, రంగు మారిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని ఎలాంటి



షరతులు లేకుండా కొనుగోలు చేయగలరని మరియు తరుగు తీయకుండా కొనుగోలు చేస్తూ రైస్ మిల్లర్లను అలర్ట్ చేస్తూ తెలంగాణలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమ్మలు చేయగలరని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు అలా జరగని పక్షంలో రైతులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులని నిలదీస్తామంటూ హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం మెంథా తుఫాన్ కారణంగా మండలంలోని అకాల వర్షం వల్ల రైతులు పండించిన వరి, మొక్కజొన్న, ప్రత్తి ఇతర పంటలకు తీవ్ర నష్టం కలిగినది. ఈ నష్టం వల్ల ఐకెపి, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం మరియు కోతకు వచ్చిన పొలాల పడిపోవడం వల్ల ధాన్యం రాలిపోయినవి ఈ కారణంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు 30,000/- నష్టపరిహారాన్ని ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దాసరి రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు మునిగంటి కుమార్, మండల నాయకులు గాండ్ల,గోపాల్ కూకట్ల రమేష్, అమరేందర్ రెడ్డి దూడం రమేష్, కొత్తకొండ హరీష్, వడ్లకొండ శ్రీనివాస్, నగేష్, పప్పు మారుతి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నారాయణ హై స్కూల్‌లో

# ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**

పట్టణంలో ప్రముఖ విద్యా సంస్థ నారాయణ హైస్కూల్లో విద్యా సంవత్సరంలోని టర్మ్ -1 ముగింపునకు అనుసంధానంగా విద్యార్థి కేంద్రీత విద్యకు నూతన నాందిగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏటీఎం అన్నం చైతన్య రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రోగ్రాంని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మరియు ప్రాముఖ్యతని ప్రిన్సిపల్ ఎల్లాల భాస్కర్ రెడ్డి వివరిస్తూ విద్యార్థులు టర్మ్-1లో నేర్చుకున్న పాఠ్యాంశంలోని ప్రతి విషయాన్ని తల్లిదండ్రుల సమక్షంలో వారి యొక్క చదువు మరియు సాధనను తామే ప్రదర్శించే కార్యక్ర



మంగా పేర్కొన్నారు. అంతేకాకుండా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే ఈ ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని మరియు భవిష్యత్తులో సమాజంలో ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారి యొక్క అవగాహన,ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్,ప్రెసెంటేషన్ నైపుణ్యాలన్నీ ఆచరణలో చూపించ దానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా నారాయణ స్కూల్‌లో జరిగే ఇటువంటి ఆవిష్కరణత్మక కార్యక్రమాలు తమ పిల్లలలో మెరుగుపడుతున్న విద్యాభివృద్ధికి ఇది ఒక శాస్త్రీయ నిదర్శనంగా నిలుస్తుందని మేధావి వర్గాలకు చెందిన తల్లిదండ్రులు నారాయణ విద్యా సంస్థలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నారాయణ విద్యాసంస్థల యొక్క జిఎం గోపాల్ రెడ్డి డీజీఎం వెంకటరమణారెడ్డి కోఆర్డినేటర్ రవళి వైస్ ప్రిన్సిపల్ శిరీష,శ్వేత, ఏడి సంపత్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టపోయిన రైతుల పేర్లను నమోదు చేయాలి

## - రామంచలో నష్టపోయిన వరి పంటను పరిశీలించిన తహసీల్దార్ రమేష్
## - మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో వరి పంటల పరిశీలన

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతు పేరును నమోదు చేయాలని చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. శనివారం చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రమేష్ బొమ్మగళ్ళ మల్లవ్వ నష్టపోయిన వరి పంటను పరిశీలించా రు. రైతులు ఎవరు అధైర్య పడద్దని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం



ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల బాబు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రామంచ గ్రామంలో వర్షాలతో రైతులు నష్టపోయిన పరిస్థితిని ఫోన్ ద్వారా వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తాహసిల్దార్‌కి ఫోన్ చేసి వెంటనే మల్లవ్వ పంట పొలాన్ని పరిశీలించాలని ఆదే శాలు జారీ చేసినట్లు దొబ్బల బాబు తెలిపారు. తమ గ్రామానికి వచ్చి రైతులు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన తహసీల్దార్‌కు, ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తార,మాజీసర్పంచ్ పేరాల తిరుపతిరావు, కాంగ్రె స్ పార్టీ జిల్లా నాయకులు దొబ్బల బాబు,వెల్దండి వేణు,కంటే శ్రీనివాస్ దాసరి రవి,ఏఈఓ ప్రణ య్, జిపిఓ కొమురయ్య తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్లు విజేతలుగా నిలవాలి

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**- ఖో ఖో జట్ల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**

రాష్ట్రస్థాయి సీనియర్స్ కరీంనగర్ జిల్లా జట్లు విశేష ప్రతిభ చాటి విజేత లుగా నిలవాలని జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న సీనియర్స్ మహిళలు పురుషుల ఖో ఖో జట్ల శిక్షణ శిబిరాన్ని సుడా చైర్మన్ శనివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. కోచ్‌ల శిక్షణలో క్రీడాకారులు



ఖో ఖో లోని నైపుణ్యాలలో ప్రతి రోజు సాధన చేస్తున్నారన్నారు. ఈ నెల 7,8,9 తేదీలలో పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన క్రీడాకారులతో కూడిన ఉమ్మడి జిల్లా జట్లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ఉపాధ్యక్షులు ట్రాఫిక్ ఆర్ ఐ కుమారస్వామి, రాష్ట్ర డిగ్రీ కళాశాలల లెక్చరర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ సురేందర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ఉపన్యాసకులు, జిల్లా సంఘ ప్రతినిధులు సూర్య ప్రకాష్, డాక్టర్ ఏ రవీందర్, కట్ట సంతోష్, కరుణాకర్, అశోక్, రాములు , ఖో ఖో కోచ్‌లు వెంకటేష్, ఆనంద్, జలంధర్ పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల ప్రధానం

**సూర్య గంగాధర**

డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ఆధ్వర్యంలో పురుషుల




కోసం నిర్వహించిన ఉచిత "ఆర్‌పిఎల్ ఒకరోజు నైపుణ్య శిక్షణ కార్యక్రమం" విజయవంతంగా ముగిసింది. బార్బరింగ్, స్టీల్ ఫిక్సింగ్ రంగాలలో మొత్తం 20 మంది శిక్షణార్థులు శిక్షణ పూర్తి చేసి సర్టిఫికేట్‌లు అందుకున్నారు. గంగాధర ఎన్ఏసీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా.బి. ఎన్. రావు, డా. శ్రీనాథ్ చట్ల, ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి శిక్షణార్థికి రూ.1200 చొప్పున మొత్తం రూ.24,000 డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో చెల్లించబడింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి నెలా అన్ని మండలాల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజక వర్గంలో వివిధ మండలాలలో ఆరోగ్య సమస్యల కోసం దరఖాస్తు చేసుకున్న



లబ్ధిదారులకు శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 135 సిఎంఆర్ఎఫ్ చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి పట్ల, ఆరోగ్య రీత్యా హాస్పిటల్‌లో చేరికైన వారికి మానవతా దృక్పథంతో అందించే సిఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో ఎలాంటి జాప్యం వహించకుండా చెక్కులు వచ్చిన వెంటనే లబ్ధిదారులకు అందజేస్తున్నామని అన్నారు. మొత్తం 47,62,000 రూపాయల విలువ చేసే 135 చెక్కులలో హుజురాబాద్ మండలానికి 41 చెక్కులు, జమ్మికుంట మండలానికి 26 చెక్కులు, వీణవంక మండలం 37 చెక్కులు, కమలాపూర్ మండలం 31 చెక్కులు లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలి

**- బిజెపి డిమాండ్**

**సూర్య, శంకరపట్నం**

తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టాలను చవిచూసిన శంకరపట్నం మండలంలోని రైతులకు ప్రభుత్వం తక్షణ నష్టపరిహారం అందించాలంటూ బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు.




ఈ సందర్భంగా నాయకులు పార్థసారథి నేతృత్వంలో డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యం తుఫాన్ వర్షాలకు తడిసి నష్టపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తిరస్కరించకుండా యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అవసరమైన సాయం అందించాలంటూ వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పలువురు జిల్లా, మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరూలను ఆశీర్వదించిన తుమ్మనపల్లి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా అలుగునూర్ కార్పొరేషన్ చెందిన నూతన వధూవరులు గోపు చంద్ర శేఖర్ రెడ్డి బిసాహితి వివాహం కరీంనగర్లోని



కొండ సత్య లక్ష్మి గార్డెన్లో వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. తిమ్మాపూర్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.సదానందం రాజ్ కుమార్ అంజన్ కుమార్ రావుల కృష్ణ గుంటి మధుకర్ బుడిది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా

# శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**సూర్య కరీంనగర్**

వావిలాలపల్లి స్థానిక రామాలయం టెంపుల్‌లో శనివారం ఘనంగా శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక 42వ డివిజన్‌లోని వావిలాలపల్లి రామాలయం టెంపుల్‌లో 28వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు మార్నింగ్ 11 గంటలకు వైభవంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంను శ్రీ భరతకుమార చార్యులు, భరత్ వాజ్ ఆచార్యుల పర్యవేక్షణలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో శ్రీ మందల శ్రీదేవి





విక్రమ్ రెడ్డి గార్లు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. డా.శివకుమార్ డా.అనూష స్వామి వారికి కైంకర్యం సంపర్పించారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవం చేసుకోవడం ద్వారా స్వామి వారి కృపా కటాక్షం మన ఆధార పైన ఉంటాయి అని సమస్త పీడా దోషాలు అన్ని తొలగిపోయి ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టా ఐశ్వర్యాలతో ఉండాలని స్వామి వారి కళ్యాణ మహోత్సవం చేసుకోవడం జరుగుతుంది అని పూజారి వేద పండితులు శ్రీమాన్ భరత కుమారచార్యులు అన్నారు. ఈ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కోసం డివిజన్ పరిధిలో సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వారు రామాలయ టెంపుల్ ప్రెసిడెంట్ మేచినేని అశోక్ రావు, మాజీ కార్పొరేటర్ వనజ, సెక్రటరీ బీవి రావు, కోశాధికారి సిరికొండ పద్మ వెంకటేశం, మేచినేని పవన్ రావు, అశోక్ రావు దూళికట్ట రవీందర్ రావు, ప్రవీణ్, రమ్య కృష్ణ, వెంకట్ రావు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి


**సూర్య, హుజురాబాద్**

మొంథా తుఫాన్ వల్ల హుజురాబాద్ నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వరి కోతలు పూర్తయి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యముతో పాటు, వరి కల్లాలలో ఎండ పోసిన ధాన్యం కూడా తుఫాను దాటికి కొట్టుకుపోయిందని, కొన్ని చోట్ల తడిసి ముద్దయిందని అన్నారు. హుజురాబాద్



నియోజకవర్గంలో 1.17 లక్షల ఎకరాల్లో సాగు చేయగా సుమారు 35 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని అన్నారు. కానీ అధికారులు మాత్రం తక్కువ నష్టం జరిగిందని ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపారని తెలిసిందని, ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ రిపోర్టులు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ. 25,000,పత్తి పంటకు ఎకరానికి రూ.50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల విషయంలో వెంటనే స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని, నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం మభ్య పెట్టాలని చూస్తే రైతుల తరపున పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, నాయకులు గందె శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, వర్దినేని రవీందర్ రావు, కట్కూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల జననాలను ప్రోత్సహించాలి



## - అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య, హుజురాబాద్**

సమాజంలో లింగ వివక్షత లేకుండా చేయాలని, ఆడపిల్లల జననాలను ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో భేటీ పడావో బేటి బచావో లింగ నిర్ధారణ చట్టం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దేశంలో మన రాష్ట్రంలో మహిళల శాతం చాలా తక్కువగా ఉందని, పురుషులతో పోలిస్తే స్త్రీలు జననాలు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని ప్రజలలో అవగాహన పెరగాలని ఆమె అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురుషుల కంటే ఎక్కువగా రాణిస్తున్నారని, లింగ భేదం లేకుండా సమానత్వం పాటించాలని అన్నారు.




అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ పిసిపిఎన్డీటి చట్టాన్ని కట్టుదిట్టంగా జిల్లాల్లో అమలు చేస్తున్నామని, లింగ నిర్ధారణ చట్టం ప్రకారం ఏదైనా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేసి ఆడపిల్లని చెప్పి అబార్షన్‌కి పాటుపడితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు అందరూ డిఆర్ఏ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ సన జవేరియా మాట్లాడుతూ పిసిపిఎన్డీటి చట్టాన్ని పాటించని స్కానింగ్ సెంటర్లను ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ మధుకర్, డాక్టర్ తులసిదాస్, ఏసిడిపిఓ ప్రవళిక, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీలత, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సంపత్, సఖి సెంటర్ అడ్మిన్ లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఏ. పద్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డి ఏం హెచ్ ఓ

**సూర్య జమ్మికుంట**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు, తనిఖీల్లో భాగంగా లేబర్ రూమును,వార్డులను, సోనోగ్రఫీ రూమును, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిలోనే స్కానింగ్,ఎక్స్ రే తీయించాలని,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు



అందించాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఓడిటి డాక్టర్ ఉమాశ్రీ రెడ్డి,డాక్టర్ చందు డిప్యూటీ డిఎంహెచ్ఓ, పిఓఎంసి హెచ్ డాక్టర్ సనా జవేరియా తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ రేషన్ బ్యాగ్ పంపిణీ

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకాన్ని రేషన్ షాపులో శనివారం 52 డివిజన్ మకరంపురలో ఎండి మాజీద్ అలీ లబ్ధిదారులకు 6కేజీ బ్యాగ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనగారిన వర్గాల కోసం పేద ప్రజల కడుపు నింపడానికి సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. గతంలో దొడ్డు బియ్యం తీసుకుని ప్రజలు అమ్ముకునే వారిని కానీ సన్న బియ్య 6కేజీ బ్యాగ్ పంపిణీ ప్రభుత్వం చేస్తుండడంతో పేద ప్రజలు సంతోషంతో తీసుకెళ్లి వండుకుంటున్నారని చెప్పారు.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆడపిల్లల జననాల విషయంలో ఎలాంటి తారతమ్యాలు తల్లిదండ్రులు చూపకుండా వారికి నచ్చ చెప్పాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు అందరిని దూరంగా ఉంచాలని, ఎవరైనా అలాంటి అంశాలపై సహకరిస్తే కఠిన చర్యలు ఉంటావని అన్నారు. స్కానింగ్ సెంటర్‌లపై ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు చేస్తూ రికార్డులను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, డాక్టర్ సనా జవేరియా, డాక్టర్ పల్లవి, డాక్టర్ నాగనందిత, డాక్టర్ ప్రసాద్ రావు, పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తహసిల్దార్‌కు వినతి

**- బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్**

**సూర్య కరీంనగర్**



గన్నేరువరం మండలంలో అకాల వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిన రైతులను తక్షణం ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. మెంథా తుపాను రైతుల జీవితాలను దెబ్బతీసిందని, చేతికి వచ్చిన పంటలు నీటిపాలై రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పంట కొనుగోలుపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించకూడదని, తడిసిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుంటుక శంకర్, మచ్చ బాలరాజు, పుల్లెల రాము, మునిగంటి సత్తయ్య, అటికం రామచంద్రమ్, కూర హరీష్, బొమ్మాడి సురేందర్ రెడ్డి, గుడి మల్లారెడ్డి, వినయ్, కూన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 17 గ్రామాలకు గాను 30 మంది లబ్ధిదారులకు 9 లక్షల 34 వేల 500 రూపాయల చెక్కులు రావడం జరిగింది. శనివారం ప్రణవ్ బాబు చేతుల మీదుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రషీద్, కర్ర తిరుపతి రెడ్డి, కురిమిండ్ల తిరుపతయ్య, నాయకులు చదువు జైపాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి, ఆలె మధుసూదన్, గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్, బండారి లక్ష్మణ్, తోకల సంపత్ రెడ్డి, మునిపట్ల శశిధర్, ఆవాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోతులతో...

# వాహన దారులకు భయం... భయం...!

**- వాహనదారులపై వానర దాడులు - మండల కేంద్రానికి వెళ్లాలంటే జంకుతున్న జనం**

**- కోతుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నుండి నర్మాలకు వెళ్లే దారి పొడవున దాదాపు 3కిలోమీటర్ల మేర కోతులు వాహనదారులపైకి తరచు దాడి చేస్తున్నాయి. ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లాలంటే జనం జంకుతున్నారు. ప్రతిరోజు మండల కేంద్రానికి నర్మాల, దేశాయి





పేట, కోళ్లమద్ది, కొత్తపల్లి తదితర గ్రామాల ప్రజలు ఉదయం సాయంత్రం తరచూ వస్తూ పోతుంటారు. గుంపులు గుంపులుగా కోతులు రోడ్డు వెంబడి తిరగడంతో అటుగా వచ్చే వాహన దారులపై దాడి చేయడంతో ద్విచక్ర వాహనదారులు గాయపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. రైతులు పొలాల దగ్గరికి ఒంటరిగా వెళ్లాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని కర్రల సహాయంతో వెళ్తున్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టడానికి రోడ్డు వెంబడి పోయడంతో ధాన్యాన్ని సైతం చిందరవందరగా చేస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి కోతుల సమస్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్తున్నాం**
**పంపరి మహేష్, నర్మాల**



మండల కేంద్రానికి కూరగాయల కోసం వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. గుంపు లు గుంపులుగా రోడ్డుపై తిష్ట వేసి వాహనం పైకి వచ్చి దాడి చేస్తున్నాయి. గ్రామస్తులు సమిష్టిగా నిర్ణయం తీసుకొని కోతులను తరిమికొట్టాలి.

# కేసుల సత్వర పరిష్కారం కోసమే లోక్ అదాలత్

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కేసుల సత్వర పరిష్కారం కోసమే లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా జడ్జి కుంచాల సునీత అన్నారు. శనివారం జిల్లా కోర్టులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఈనెల 15 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పోస్టర్‌ను సీనియర్ సివిల్ జడ్జి స్వప్న రాణి తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం జిల్లా జడ్జి సునీత మాట్లాడుతూ రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈనెల 15వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల లోపు శిక్ష పడే కేసులను లోక్ అదాలతో పరిష్కరించుకోవచ్చని, చాలా సంవ



త్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులకు లోక్ అదాల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. చెక్ బౌన్స్, వరకట్నం, రోడ్డు ప్రమాదాలు, గృహహింస వంటి కేసులను తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వృత్తి రీత్యా ఇతర ప్రదేశాల్లో నివసించేవారు సైతం వి.సి ద్వారా లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. లోకదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి పై కోర్టులో అప్పీల్ కు వెళ్లడానికి వీలుండదని అన్నారు. న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించడం ద్వారా లోక్ అదాలత్ లో తమ కేసు రాజీ చేసుకోవచ్చో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా మూడు లక్షల లోపు ఆదాయం కలిగిన వారికోసం, మహిళల, వికలాంగుల కోసం క్రిమినల్ సివిల్ కేసులకు సంబంధించి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రత్నాపూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- పేదవారి కోసం ఉచిత కంటి ఆపరేషన్ - లయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జి పీవీ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ, రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ మీడియా ఇంచార్జి ,మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు మరియు క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు సహకారంతో తేది.06- 11-2025 గురువారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు రత్నపూర్ గ్రామ పంచాయతీ భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతె బిందు (కంటిలో శుక్లాలు) ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును.అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్‌కి 15 నుంచి 20వేల రూపాయలు ఖర్చు అవుతుంది కానీ పేద వారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆస్పత్రి వారి సహకారంతో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. కావున రామగిరి మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్, మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు. రక్త




పరీక్షల నిమిత్తం 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు.

# ఉరి వేసుకుని బాలిక ఆత్మహత్య

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం తుంగూరుకు చెందిన మ్యాడ శ్రీనివాస్ జమున ల కుమార్తె మ్యాడ మధుమిత (15) శనివారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బాలిక తుంగూరు జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతుంది. ఎప్పటిలాగే స్కూల్‌కు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి డ్రెస్ మార్చుకుంటా అని తల్లిదండ్రులకు చెప్పి గదిలోకి వెళ్లి గడియ పెట్టుకుని ఉరి వేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో ఏదైనా సంఘటన జరిగి ఉంటుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



## క్లెయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బ్యాంకు డిపాజిట్లు, బీమా, పీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు వంటి క్లెయిమ్ చేయని ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో బ్యాంకులు, బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రూ.2 లక్షల కోట్లకు పైగా క్లెయిమ్ చేయని ఆస్తులు ఉన్నాయని, వాటిని అర్హులకు అందించేందుకు కేంద్రం ఉద్గమ్ (UDGAM) పోర్టల్ ప్రారంభించిందని తెలిపారు. డిసెంబర్ 31 వరకు "మీ డబ్బు - మీ హక్కు" కార్యక్రమం కొనసాగుతుందని, గ్రామాల వారీగా స్టాల్లు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎస్ఎల్‌బీసీ చైర్మన్ శ్రీహరి, యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి,ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ సహా అనేక అధికారులు పాల్గొన్నారు.

## 60 స్కూళ్లలో ప్రీ ప్రైమరీ క్లాసెస్...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 1000 ప్రీ ప్రైమరీ స్కూల్ లను ప్రారంభించాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దపెల్లి జిల్లా లో 60 ప్రీ ప్రైమరీ స్కూల్ లను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూళ్లలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మెరిట్ ఆధారంగా పారదర్శకంగా టీచర్ల ఎంపిక ప్రక్రియ జరిగిందని అన్నారు. విద్య యొక్క ప్రారంభ సంవత్సరాలు పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో పునాదిగా ఉంటాయి. అలాంటి సమయంలో ప్రీ ప్రైమరీ టీచర్‌లు యువ మనస్సులను మార్గ నిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నెల రోజుల లోపు ప్రైమరీ స్కూలులో చేరే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ఆట వస్తువులు అందించడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్‌లో పూర్తి ఏర్పాట్ల చేసేందుకు కార్యచరణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొన్న స్కూటీ

**- వివాహిత పరిస్థితి విషమం**

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన పంబాల శృతి(22) తండ్రి సురేష్ మల్యాల వైపు వెళ్తుండగా మల్యాలలో మొండికుంట ఒర్రె బ్రిడ్జి వద్ద మూలమలుపులో ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొన్న స్కూటీ పై ప్రయాణిస్తున్న వివాహిత తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శృతి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ఓ ప్రవేట్ హాస్పిటల్ తరలించారు. శృతి తండ్రి పంబాల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు



## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నవంబర్ 1వ తేది నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విభిన్న రంగాల్లో శిక్షణ

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ఆకట్టుకున్న టెడ్ ఎడ్ టాక్స్ -ప్రతిభ చాటిన ప్రభుత్వ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విభిన్న రంగాల్లో శిక్షణ ఇప్పించి వారిని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పాఠశాల విద్యా శాఖ, పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలో (MOU)లో భాగంగా పారమిత విద్యాసంస్థలు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ వేదికపై (టెడ్ ఎడ్ టాక్స్) మాట్లాడడానికి శిక్షణను ఇస్తున్నారు.






ఇందులో భాగంగా శిక్షణ పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆసక్తికరమైన అంశాలపై వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. జడ్పీహెచ్ చెల్పూర్ నుంచి 10వ తరగతి చదువుతున్న కె.గణేష్ , టీజీఎంఎస్ రుక్మాపూర్ నుండి 9వ తరగతి చదువుతున్న యం.డి. అర్షా సిద్ధికా , టీజీఎంఎస్ ఎలగందల్ నుంచి 10వ తరగతి చదువుతున్న కె.సహస్ర , టీజీఎంఎస్ పోచంపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న కె.సంజనారెడ్డి తమ యొక్క టెడ్ టాక్స్ తో అందరిని ఆకట్టుకున్నారు. పారమిత విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతున్న జి.అన్విత, యన్.జైత్రిక , ఏ.శ్రీవిద్య , పి.శృతి మైత్రేయ, యం.వర్ష, పదవ తరగతి చదువుతున్న పి.సమీక్ష లు ఆసక్తికరమైన అంశాలతో మాట్లాడుతూ సభికులందరినీ ఆలోచింపచేశారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వ విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారిని తీర్చిదిద్దడం జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని తెలిపారు.పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటివరకు వందకు పైగా విద్యార్థులు మాట్లాడి ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్ గా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు సేవ చేయడానికి అవకాశం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎం.ఈ.ఓలు ఏనుగు ప్రభాకర్ రావు, ఆనందం, కృష్ణ గోపాల్ పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతుకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండలం లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్ ధార్ ను,కలిసి వినతి పత్రం అందజేసిన బీజెపీ నాయకులు, విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మండలం లోని గ్రామాల లో పంట నష్ట పోయిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని వర్షంలో తడిసి నల్లబడిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని బారి వర్షాలకు పాడి ఆవులు చనిపోయిన కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని ,రైతులకు ఒక్కో ఎకరాకు దాధాపు ముప్పై వేల వరకు నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్ మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ కంది శంకర్ పడాల శ్రీనివాస్ పెందోట రఘునాథ్ చరీ నడిగొట్టు కిరణ్ దొంత కర్ణకర్ సిద్ధెంకి అనిల్ నిమ్మ రమాకాంత్ రెడ్డి పెరల రవీందర్ వరికోలు మల్లేశం పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్, పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**- టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్**

**సూర్య కరీంనగర్**






తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందుపట్ల జనార్దన్, గడ్డం అశోక్ ,గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా తమ ప్రభుత్వము అండగా ఉంటుందని ఆనాడు నమ్మబలికి , ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు రావలసిన కమ్యూ టేషన్ గ్రాడ్యుటి జిపిఎఫ్ లాంటి పెన్షనరీ బెనిఫిట్స్ ఇంతవరకు అందరికీ చెల్లించకపోవడం , కోర్టుకు వెళ్లినటువంటి వారికి కొంత మందికి మాత్రమే పైరవీల ఆధారంగా చెల్లించడం వలన ఎంతో మంది పెన్షనర్స్ తమ పెన్ష నరి బెనిఫిట్స్ కొరకు ఎదురు చూసి ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడం జరిగిందని తెలియజేస్తూ, దీనికి కారణం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్స్ యొక్క పెన్షనరీ బెనిఫిట్స్ పెన్షనర్లు అందరికీ వెంటనే చెల్లించి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు .లేనిచో తమ రాష్ట్ర శాఖ ఆదేశానుసారము తాము పెన్షనర్స్, పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని హెచ్చరిస్తూ, పెండింగ్ లో ఉన్న ఐదు డి ఏ లను విడుదల చేయాలని కోరుతూ, నూతన పిఆర్సి ని వెంటనే ప్రకటించి జూలై 2023 నుండి అమలు చేయాలని డిమాండ్ చేసినారు.

## ఎకరానికి యాభై వేల నష్ట పరిహారం చెల్లించాలి

**-బైరెడ్డి రమణారెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**



ఇటీవల కాలంలో మొంతా తుఫాను ప్రభావము వలన భారీ వర్షాలు కురియడంతో నష్టపోయిన రైతులకు ఎకరానికి యాభై వేల నష్ట పరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కీ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ మొంతా తుఫాన్ అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి యాభై వేల రూపాయల నష్ట పరిహారాన్ని ఇవ్వాలని, మండలంలోని 18 గ్రామాలలో వేల ఎకరాలలో వరి పంట నీట మునిగినందున సంబంధిత అధికారులను పంపించి క్షేత్ర స్థాయిలో పరిసిలించి, తడిసిన ధాన్యాన్ని తాలు, తేమ అని చూడకుండా, తడిసిన నల్ల వడ్ల ధాన్యాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, కొత్త శ్రీనివాస్,తడిగొప్పుల రమేష్, ఎండీ షఫీ, అంతం ఎల్లారెడ్డి, ఉప్పు దుర్గయ్య, జోడు సంపత్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్, పుట్ట శ్రీధర్, రేణుకుంట్ల కుమార్, కొత్తూరి రవీందర్, మత్రి చుక్కాల్ రెడ్డి, చిట్ల తిరుపతి,శ్రీధర్, కండె స్వామిదాస్, బుచ్చిరెడ్డి, మొత్కూరి మహేష్, రావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను

# రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**-బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు డిమాండ్**

**సూర్య జమ్మికుంట**



ఇటీవల మొంథా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జమ్మికుంట పట్టణ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా నాయకుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మోంతా తుఫాన్ వల్ల అకాల వర్షాలకు జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట, కేశవపురం, ధర్మారం, రామన్నపల్లె పరిసర గ్రామాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు నీట మునిగి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు మూప్పై వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తడిసిన వరి ధాన్యాన్ని తాలు తేమ లేకుండా కొనుగోలు చేయాలని, వరి, పత్తి, మక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తడిసిన వడ్ల ధాన్యాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట తహశీల్దార్ నల్లా వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారుఈకార్యక్రమంలో బచ్చు శివ కుమార్, అప్పం మధు, కైలాస కొటి గణేష్, ఇటుకాల స్వరూప, బూరుగుపల్లి రాము, శ్రీవర్తి ప్రవీణ్, యాంసాని సమ్మయ్య,కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, ఆకుల పోచయ్య, ఆకుల తిరుపతి, మ్యాదరి శంకర్, రోషన్, సిరియాల విజయ్ పాల్గొన్నారు

## NSS ఆధ్వర్యంలో నషా ముక్తి భారత్ అభియాన్ రంగోలి

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశా లలో జాతీయ సేవా పథకం (NSS) ఆధ్వర్యంలో "నశా ముక్త్ భారత్ అభియాన్" ఏర్పాటుచేసి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని రంగోలి పోటీలు నిర్వహించబడింది జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కల్పించడం మరియు ఆరోగ్యకరమైన, వ్యసన రహిత జీవన శైలిని ప్రోత్స హించడం లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు. విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొని, సమాజంలో మత్తు పదార్థాల ప్రమా దాలను ప్రతిబింబించే అంద మైన, సందేశాత్మక రంగోలీలు రూపొంది ంచారు అని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి దనపురి సాగర్ మాటాడుతూ విద్యార్థులు ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బండి శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దనపురి సాగర్ విద్యార్థుల పాల్గొన్నారు.

## ముందస్తు వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

**సూర్య,రాయికల్**



ముందస్తు షుగర్ వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. శనివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణం లోని శివాజీ విగ్రహం వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 250 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 57 మంది షుగర్ వ్యాధిని వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కెం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్,వాసం ప్రసాద్,కాటిపెల్లి రాంరెడ్డి,కటకం కళ్యాణ్,బొమ్మ కంటి నవీన్,పారిపెల్లి శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,ప్రణయ్,గ్రామీణ వైద్యులు వాసం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన సెయింట్ జార్జ్ విద్యార్థులు

**సూర్య రామడుగు**




సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కొత్తపల్లి విద్యార్థులు ఎన్సిసి లో రామడుగు మండలం వెలిచాలలో ఉన్న స్పందన ఆనాథ వృద్ధుల ఆశ్రమాన్ని కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ విద్యార్థులు ఎన్సిసి కార్యక్రమంలో భాగంగాసందర్శించి ఆశ్రమంలో ఉన్న అనాధలకు అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.. సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు సేవ భావన తల్లిదండ్రుల మీద ప్రేమ గుణం గురించి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాలకు సంబంధించిన యజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# విజిలెన్స్ సంస్థ పనితీరును మెరుగుపరిచే సాధనం కావాలి

-ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ

-నిర్ణయాలు పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు

-తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాజ్ గోపాల్ శర్మ

-సాంకేతికత వినియోగంతో అవినీతి నియంత్రణ

-సింగరేణి విశ్రాంత డైరెక్టర్ (పర్సనల్) డా.జి.ఎస్.జి. అయ్యంగార్

-సింగరేణి విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రముఖుల సందేశాలు

-ఎన్ఎండీసీ సహకారంతో గ్లోబల్ మైనింగ్ లోకి ప్రవేశానికి సంసిద్ధం

-సీఎండీ నూనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏ సంస్థలో నైనా సరే విజిలెన్స్ శాఖ అన్నది సంస్థ పనితీరును, ఉద్యోగుల సమర్థతను మెరుగుపరిచే సాధనంగా ఉండాలని ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ అన్నారు. సింగరేణి భవన్ లో శనివారం జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఎవరూ లేని సమయంలో కూడా, ఎవరిపట్ల నైనా సరే పక్షపాత రహితంగా సేవలు అందించే వ్యక్తుల వల్లే సంస్థల పని సంస్కృతి మెరుగు పడుతుందని, అలాంటి సమగ్రత కలిగిన వారు పెద్ద సంఖ్యలో ఉంటే జాతి నిర్మాణం సాధ్యమ వుతుందని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో సమయం, పరిస్థితి, ఫలితాలను అంచనా వేసి కొన్ని సందర్భాల్లో విచక్షణతో సత్వర నిర్ణయాలు తీసుకునే నాయకత్వాలు కూడా ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమన్నారు. నిబంధనల కన్నా నైతిక విలువలు గొప్పవని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ నూనావత్ బల రాం నాయక్ అధ్యక్షోపన్యాసం చేస్తూ సింగరేణి బహుముఖ విస్తరణ ప్రాజెక్టులపై వివరించారు. అలాగే అంతర్జాతీయ రంగంలోకి అడుగు పెట్టా లన్న లక్ష్యంతో సాగుతున్న సింగరేణి ఎన్ఎండీసీ భవిష్యత్ ప్రాజెక్టుల్లోనూ భాగస్వామిగా ఉండటా నికి సంసిద్ధంగా ఉందని తెలిపారు. దీనిపై ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ స్పంది స్తూ.. రానున్న రోజుల్లో బొగ్గు రంగంలో సింగరేణి సహకారాన్ని తాము తీసుకోవడానికి, అలాగే ఇతర మైనింగ్ రంగంలో సింగరేణిని భాగస్వామిగా చేసుకోవడంపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్యావరణ పరి రక్షణలో సింగరేణి పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. శనివారం ఉదయం జరిగిన విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ వింగ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాజ్ గోపాల్ శర్మ మాట్లాడు తూ... ప్రభుత్వ కార్యకలాపాల్లో తగిన నిర్ణయా లను సమయానికి తీసుకోవడం అవసరమని, నిర్ణయాలు తీసుకునే ముందు సంబంధిత వర్గాల అభిప్రాయాలను తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. నిర్ణయాలు పారదర్శ కంగా ఉంటే అవినీతి లేదా అక్రమాలకు అవకా శం ఉండదని, దాంతో పౌరులకు మేలు జరుగు తుందని తెలిపారు. విధానపరమైన నిర్ణయాలు సక్రమంగా తీసుకుంటే విజిలెన్స్ అవసరమే ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా, నిస్సందేహంగా వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏదైనా అంశంపై వివరణ కోరితే దాన్ని ప్రతికూలంగా కాకుండా వృత్తిపరమైన దృష్టితో స్వీకరించాలని సూచించారు. “తప్పులు జరగడం మానవ సహజం ౦ కానీ అవి ఉద్దేశపూర్వకమా లేదా అనుకోకుండా జరిగాయా అన్నది సమీక్షించి నిర్ణయించాలి,” అని పేర్కొన్నారు. టీమ్ సభ్యులతో కలిసి పనిచేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని రాజ్ గోపాల్ శర్మ పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సింగరేణి మాజీ డైరెక్టర్(పర్సనల్) జి.ఎస్.జి.అయ్యంగార్ మాట్లాడుతూ.. సంస్థ అవసరాలకు కొనుగోలు చేసే ప్రతి వస్తువు విషయంలో పారదర్శక పద్ధతిని అవలంబిస్తే అవినీతిని కట్టడి చేయొచ్చన్నారు. ఈ ప్రొక్యూర్మెంట్ ను ప్రతీ సంస్థలోనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు. అలాగే తన వృత్తి జీవితంలో ఎదురైన పలు సవాళ్లను, వాటిపై తాను స్పందించి పరిష్కరించిన వివరాలను కూలంకశంగా వివరించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ అధ్యక్షత వహించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనా రాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, మోకాళ్ళ తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్, జిఎం(కో-ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుతోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి

- గ్రామపంచాయతి భవన నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, మంథని రూరల్**



ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామ పంచాయతి కార్యాలయ భవన నిర్మాణానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతి భవన నిర్మానానికి రూ.20లక్షలు మంజూరయ్యాయని అయన తెలిపారు. అంతేగాకుండా ఎల్ మడుగును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం లో భాగంగా ఖానాపూర్ పిడబ్ల్యు రోడ్ నుంచి రుద్ర పాదాల వరకు రూ.7కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. భూమి పూజ కార్యక్రమాని కి వచ్చిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ను మాజీ ఎంపిపి నారమల్ల లక్ష్మి రాజం, తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే నారమల్ల లక్ష్మి రాజం ను నాయకులు,గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట సుధాకర్, నాయకులు బాస అశోక్, మంథని సమ్మయ్య, పెగడ రాజు, మాదర వెంకటేష్, రంగు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకబట్టి యజమాని నిర్లక్ష్యం వల్లే గొర్ల కాపరి మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఎమ్మెస్సార్ ఇటుకబట్టి యజమాని నిర్లక్ష్యం వల్ల గొర్రెల కాపరి దాగేటి మల్లేష్ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు గుండవేన స్వామి ఆరోపించారు. మండలంలోని పెద్దకల్వల గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఇటుక బట్టీల్లో విద్యుత్ అధికారుల తనిఖీలు లేకపోవడం ఈ ప్రమాదానికి కారణమని అన్నారు. చనిపోయిన మృతదేహం సాయంత్రం వరకు బట్టీల వద్ద ఉన్న గాని ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బట్టీల యజమానులు కార్మికుల కోసం ఎలాంటి వసతులు లేకున్న అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. మల్లేష్ కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్కుమార్ , రామగుండం ఇంచార్జి బొప్పు జస్వా , నాయకులు బూపెల్లి ప్రసాద్ , పోల్దాసరి రాజయ్య , నర్ల శ్రీనివాస్ తధితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

:జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి.బి.ప్రకాష్,

**సూర్య, రాయికల్**



మండలంలోని అల్లీపూర్ గ్రామంలో జరిగిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు, గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా వుండాలని, తగు జాగ్రత్తలు తీసుకొని పాడి పశువులను కాపాడుకోవాలని తెలిపారు.దూడలలో పారుడు రోగం,రక్తపు విరేచనాలు కాల్ఫ్ న్యూమోనియా గొర్రెలలో ప్రధానంగా కాలిపుండు రోగం,న్యుమోనియా వ్యాధులు వస్తాయని తెలిపారు.పాడి గేదెలకు సమీకృత దాణా అందించి,మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు.మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు తెలియజే శారు.అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పాడి రైతులకు అందుబాటులో ఉండాలని,లేనియెడల శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేటి రవీందర్,నాగేందర్ రెడ్డి,శివ కుమార్,కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్,పోచయ్య,రైతులు రాజేష్, ప్రవీణ్,కొప్పెల గంగారం,గణేష్,చెల్కల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

- గోల్డ్ మెడల్ సాధించిన రవళిని అభినందించిన కాలేజ్ యాజమాన్యం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన విద్యార్థిని కూనారపు రవళికి తెలంగాణలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీకి అనుబంధం అయిన అన్ని ఇంజనీరింగ్ కళాశాలలో కలిపి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మరియు గోల్డ్ మెడల్ సాధించింది. గోల్డ్ మెడల్ సాధించిన రవళిని కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్,డైరెక్టర్ ఎడవల్లి నవత , ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపు నూరి శ్రీనివాస్,విభాగాధిపతి చంద్రగిరి వంశీరాజ్,అకౌంట్స్ ఆఫీసర్ పడాల పవన్ కుమార్ , ఇతర విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు ఈ సందర్భంగా కళాశాలలో కేక్ కట్ చేసి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అభినందించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలకు ఇది నాలుగవ సారి గోల్డ్ మెడల్ సాధిం చడం అని తెలిపారు. కళాశాల స్థాపించిన నాటి నుండి కూడా తమ కళాశాల ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ కోర్సులను ప్రవేశ పెడుతూ ఉత్తర తెలంగాణలోనే మొదటిగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం బీటెక్ , ఎంటెక్ , ఎంబీఏ , డిప్లమా కోర్సులను నడుపుతున్న ఏకైక కళాశాల తమదని తెలిపారు. ఎమర్జింగ్ కోర్సులు అయినటువంటి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ , సైబర్ సెక్యూరిటీ , ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ లాంటి కోర్సులు నడుస్తున్న ఏకైక కళాశాల తమదని తెలిపారు.

## ఆటో కార్మికులకు అండగా ఉంటా...

ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో ఆటో స్టాండ్ ను ప్రారంభించిన జగి త్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆటో కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.అర్బన్ హౌసింగ్ కాలని లో ఆటో స్టాండ్ బస్ స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం అడువల లక్ష్మణ్ చెట్పల్లి సుధాకర్ తొలిప్రేమ శ్రీనివాస్ చింత సుధీర్ రామగిరి రమేష్ స్వామి ఖలీల్ రాజు ఫజల్ అక్మల్ సలీం సోహెల్ లతీఫ్ ఫజల్ ఇమ్రాన్ శ్రీనివాస్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### వర్షాలతో నష్టపోయిన రైతులకు

# రాజకీయ నాయకులు ధైర్యం చెప్పండి

**- హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**

**- రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని ఇటీవల భారీ వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం రేకొండ, వరదలతో నష్టపోయిన గ్రామాల్లో ప్రజలు,రైతుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని రైతులను,వివిధ రకాలుగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు అధికార యంత్రాంగం తో చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులతో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో సర్వేలు చేయిస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఆపదలో ఉన్న వారికి ధైర్యం చెప్పండి కానీ అధైర్యపరచవద్దు. హుస్నాబాద్ ప్రాంతంలో వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జరిగిన విపత్తు నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఏరియల్ సర్వే చేయించారన్నారు. ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి వాలంటీర్లుగా



ధైర్యం చెబుతూ పనిచేయాలన్నారు. బాధిత రైతులను గుర్తించి ఎకరాకు 10వేల రూపాయలు, మృతుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేషియా, పొలంలో ఇసుక మేటలను తొలగించేందుకు ఎకరాకు లక్ష రూపాయలు,ఇండ్లు మునిగిపోయిన వారికి 15వేలు,గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. ఈ ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గీకూరు రవీందర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం అనేది చాలా బాధాకరం అయినప్పటికీ వర్షాలు వరదలతో నష్టపోయిన రైతులను కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను ఆదుకునేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు తన వంతు కృషి చేస్తున్నారన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇబ్బందుల్లో ఉన్న రైతుల వద్దకు వచ్చి రాజకీయం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులు వడగండ్ల వర్షాలతో నష్టపోతే ఒక్క రూపాయి కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటిమల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్, గాదెపాక సునీల్,రెంటాల లావణ్య,ఎనగందుల లక్ష్మణ్,పోతరవేణి శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**- జమ్మికుంటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**సూర్య జమ్మికుంట**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్, ఇండియన్ ఆర్మీపై చేసిన వ్యాఖ్యలపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. జమ్మికుంటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన చేపట్టి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారన్నారు. దేశాన్ని, సైనికుల త్యాగాలను, పోరాటాలను కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కించపరిచిన పంథా లోనే సీఎం రేవంత్ రెడ్డి వెళుతున్నారని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో యావత్ ప్రపంచానికి భారతదేశ శక్తి ఏంటో తెలిసొచ్చిందని,



సీఎం రేవంత్ రెడ్డికి మాత్రం ఇంకా తెలియకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశ త్రివిధ దళాల శక్తిని చూసి నివ్వెర పోయాయన్నారు. ఆపరేషన్ "సింధూర్" అనే పేరులో దాడిలో తమ భర్తలను కోల్పోయిన మహిళల త్యాగానికి నివాళి ఉందని, అలాంటి ఆపరేషన్ గురించి, ఇండియన్ ఆర్మీ గురించి రేవంత్ రెడ్డి కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గతంలో జరిపిన సర్జికల్ స్ట్రైక్, నేటి ఆపరేషన్ సింధూర్‌లతో దాయదీ దేశానికి తగిన గుణపాఠం చెప్పి, మోదీ సర్కార్ ప్రపంచ దేశాలకు ధీటైన సందేశాన్ని పంపిందన్నారు. ముఖ్యంగా ఇండియన్ ఆర్మీ శక్తి గురించి కాంగ్రెస్ నేతలకు తెలియకపోవడం వల్ల అజ్ఞానానికి, మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్ పై, ఇండియన్ ఆర్మీ పై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కక్షిదారులు లోక్ అదాలత్‌ను

## సద్వినియోగం చేసుకోవాలి

**- ఈ నెల 15 న స్పెషల్ లోక్ అదాలత్**

**- న్యాయమూర్తి యేగి జానకి**

**సూర్య ధర్మపురి**



కక్షిదారులు స్పెషల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీస్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ ఈ నెల 15 శనివారం రోజున నిర్వహించే స్పెషల్ లోక్‌అదాలత్ కక్షిదారులకు ఇదొక సువర్ణావకాశమని అన్నారు. కోర్టుల్లో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కేసులను రాజీ చేసుకుని కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ అదాలత్ పనిచేస్తుందని తెలిపారు. సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిములు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీపడదగిన క్రిమినల్ కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దుమ్మెన శ్రీనివాస్, రౌతు రాజేష్, జాజాల రమేష్, కలమదుగు కీర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి మాతకు ప్రత్యేక పూజలు

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసంను పురస్కరించుకొని శనివారం స్థానిక శారదా మహిళా మండలి సభ్యులు, వాసవీ మహిళా మండలి సభ్యులు, తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు, శ్రీవల్లి సేవ గ్రూప్ పెద్దపెల్లి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు దేవాలయం నుండి మేళతాళాలతో, హరినామ సంకీర్తనలతో బయలుదేరి గోదావరి నదిని చేరుకున్నారు. గోదావరి మాతకు విశేష పూజలు నిర్వహించిన అనంతరం గోదావరి నదిలో దీపాలు వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఎదులాపురం మహేందర్, బొల్లారం పోచయ్య, స్తంభంకాడి గణేష్, గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## స్వామి వారికి లక్ష తులసి దళార్చన

**సూర్య సిరిసిల్ల టౌన్**

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లక్ష తులసి దళార్చన కార్యక్రమం చేపట్టారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా నేటి ఉదయం లక్ష వత్తులతో దీపోత్సవం,లక్ష తులసి దళార్చన కార్యక్రమం వేద పండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## పోలీస్ స్టేషన్లో పోలీసుల శ్రమదానం...

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పరిసరాలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు పోలీస్ ఆవరణలో శ్రమదానం చేసినట్టు ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొలంగూర్ శివారులో బస్సు - వ్యాన్ ఢీ

**- తప్పిన పెను ప్రమాదం**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ శివారులో శనివారం ఉదయం బస్సు – వ్యాన్ ఢీకొనడం చోటుచేసుకుంది. హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కరీంనగర్ 1 డిపో బస్సు, చైన్ హార్వెస్టర్‌ను తీసుకెళ్తున్న డిసియం వ్యాన్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. వేగ నిరోధకాల వద్ద వ్యాన్ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా వాహనాలు ఢీకొనడంతో రెండు స్వల్పంగా దెబ్బతిన్నాయి. బస్సులో ఉన్న ప్రయాణికులు ఎవరూ గాయపడకపోవడం అదృష్టకరం. సమాచారం అందుకున్న బ్లూ కోట్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## శంకరపట్నం వద్ద స్కూటి - బైక్ ఢీ

**- యువకుడికి తీవ్ర గాయాలు**

**సూర్య, శంకరపట్నం**



కేశవపట్నం మండలం శంకరపట్నం అయ్యప్ప కాలనీ సమీపంలోని రాజీవ్ రహదారిపై స్కూటీ – మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సింగాపూర్ గ్రామానికి చెందిన గూడెపు జస్వంత్ రెడ్డి (19) తన స్నేహితుడు సాయి చరణ్‌తో కలిసి కరీంనగర్ వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది. రెండు వాహనాలు ఢీకొనడంతో జస్వంత్ రెడ్డికి కాలు విరిగి,తలకు గాయం కాగా, సాయి చరణ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సతీష్ రెడ్డి, గోపి కృష్ణలు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్గాం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**సూర్య-గోదావరిఖని**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఇక్కడి అంతర్గాం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్‌లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం

**సూర్య కొడిమ్యాల**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా కొడిమ్యాల మండల కేంద్రంలో బీజేపీ కొడిమ్యాల మండల శాఖ అధ్యక్షులు బండ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్య మంత్రి దేశ సమగ్రతకి భంగం కలిగేలా పాకిస్తాన్ కి అనుకూల వివాదస్పద వాక్యాలకి దేశ ప్రజలకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏలేటి నర్సింహా రెడ్డి, గుంటుక అంజి,కాంపల్లి అఖిల్,నరేష్,మహేష్, ఐల్ల రమేష్, కైత రమేష్, బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - తహశీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి పత్రం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల బిజెపి నేతలు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగి, తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ మాట్లాడుతూ పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్‌తో వేలాది మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కొన్ని గ్రామాల్లో పంట నీట మునిగిపోగా, మరి కొన్ని గ్రామాల్లో పంట ధాన్యం వరద ప్రవాహానికి కొట్టుక పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. పంట నష్టపోయిన బాధ వర్ణాతీతం అని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశాడు. వరి పంటకు రైతులు ఎకరానా రూ. 30 వేలు పెట్టుబడి కింద ఖర్చు చేశారని, ఆ ఖర్చునే రైతుకు పరిహారం చెల్లించాలని కోరారు. ఇదిలా ఉండగా భారీ వర్షాలకు తడిసిన ధాన్యం తో పాటు, రంగు మారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, జిల్లా ఐటి కన్వీనర్ గొడుగు వినోద్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, ఉడుత కుమార్, విజేందర్ రెడ్డి, ఎల్లగౌడ్, కొలిపాక వెంకటేష్, స్వామి, దేవాల్ రెడ్డి, వీరాస్వామి, రాజయ్య, చేతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సాంసంన్ మధునయ్య, కోరుకంటి రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు, డ్రగ్స్ దుష్పరిణామాలపై పాటల రూపంలో యువతకు అవగాహన

**సూర్య, వీణవంక**

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఏడి ఆధ్వర్యంలో శనివారం వీణవంక మండల కేంద్రంలో బృహత్తర అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూనే, యువత మాదక ద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్), మద్యపానానికి బానిసలై చెడు దారి పట్టడం, రోడ్డు ప్రమాదాల బారిన పడి తమ విలువైన జీవితాలను కోల్పోవడం, తద్వారా కన్న వారికి తీరని కడుపుకోత మిగల్చడం వంటి దుష్పరిణామాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో చైతన్యం కల్పించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, యువత సన్మార్గంలో నడవాలని ఈ సందర్భంగా పాటల రూపంలో విపులంగా వివరించడం జరిగింది. తెలంగాణ సంస్కృత సారథికి చెందిన వడ్లకొండ అనిల్ కుమార్ కళాబృందం తమ పాటల ప్రదర్శనతో ప్రజలకు, యువతకు చక్కటి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాకారులు ఆవునూరి కోమల, మహాదేవుని శ్రీధర్, ఎర్ర సురేష్, దోగ్గల రాజు,రావుల తిరుపతి, దోగ్గల శ్రీధర్, పుల్ల శ్రావణ్ కుమార్, రావుల సాయికుమార్, కొంగటి తిరుపతి, ఎండి. ఆసియా, సామ్రాజ్యం, శోభ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యువతలో మంచి స్పందనను, ఆలోచనను రేకెత్తించింది.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల పరిహారం ఇవ్వాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి**

**సూర్య, చొప్పదండి**



మొంథా తుఫాన్ వల్ల చొప్పదండి మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని శనివారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన చేపట్టి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకారానికి రూ.40 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యాసంగి పంటకు కింటాల్ కు 500 బోనస్ ఇస్తామని రైతులను మోసం చేసిందని,అపుడు వరద ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి ఎకరాకు రూ.పదివేల పరిహారం ప్రకటించారని కానీ ఇప్పటి వరకు అందించిన దాఖలాలే లేవన్నారు.మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు మోగిలి మహేశ్, మాజి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, మాజి మండల అధ్యక్షుడు మావురపు సుదర్శన్ రెడ్డి,తోట కోటేష్, గొల్ల గట్టయ్య, జక్కుల శంకర్, సింగిరెడ్డి భూమిరెడ్డి, మోగిలి సారయ్య, దొంతిసారపు సంపత్ ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**సూర్య, పెగడపల్లి**



పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో శనివారం ఐకెపి సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ దళారులకు ధాన్యాన్ని విక్రయించవద్దనిదళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి ఇనుగంట శ్రీనివాస్ రెడ్డి ముదిగంటి పవన్ రెడ్డి అన్ రెడ్డి సంతోష్ రెడ్డి స్థానిక రైతులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఐఎంఏకు ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డ్

**సూర్య, జగిత్యాల**



ఐఎంఏ యాక్టివిటీ రిపోర్ట్ ఆఫ్ 2024-25లో ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ కి జగిత్యాల ఐఎంఏ ఎంపికైన సందర్భంగా యాక్టివిటీ రిపోర్ట్ పుస్తక ఆవిష్కరణ జరిగింది. జగిత్యాల ఐఎంఏ భవన్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల ఆద్వర్యంలో జగిత్యాల ఐఎంఏ ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డ్ యాక్టివిటీ రిపోర్ట్ ఆఫ్ 2024-25 ఎంపికైన సందర్భంగా యాక్టివిటీ రిపోర్ట్ పుస్తక ఆవిష్కరణలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ద్వారకనాథ్ రెడ్డి, సెంటర్ కమిటీ మెంబెర్ డా.అశోక్ డా.గురువారెడ్డి, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. హేమంత్,సెక్రటరీ డా.శ్రీనివాస్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ డా.సుధీర్ కుమార్, జగిత్యాల ఐఎంఏ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ముగ్గురు అరెస్ట్

**- సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ వెల్లడి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

తల్వార్లతో సంచరిస్తూ,శాంతి భద్రతల కు విఘాతం కల్గించి, ప్రజలను భయ భ్రాంతులకుగురి చేసిన ముగ్గురు వ్యక్తు లపై కేసు నమోదు చేసి రిమాండుకి తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని సుంద రయ్య నగర్ సిక్కు వాడకు చెందిన బుర్హాని నర్సింగ్ (39), బుర్హాని రాజేష్ సింగ్ (32), గోపాల్ సింగ్ (51) అనే ముగ్గురు వ్యక్తులు పెద్దపెద్ద తల్వార్లు పట్టుకొని గట్టిగా అరుచుకుంటూ నడిరోడ్డుపై ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని సిఐ తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి మూడు తల్వార్లు స్వాధీనం చేసుకున్నామని, నిందితులను రిమాండ్‌కు తరలించామని సిఐ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.

## నేడు సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్లు

**- ప్రారంభించేందుకు రానున్న ఎమ్మెల్యే**

**- మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు బాస్కర్ రెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు (ఆదివారం) మండలంలోని తాళ్లపల్లి గ్రామ సమీపంలో గల పత్తి మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలును ప్రారంభం చేసేందుకు మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు.రైతులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దళారులకు పంట అమ్మి రైతులు నష్టపోవద్దు

**- మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్**

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి ఆధ్వర్యంలో కొలిమికుంటలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ సత్తు నరసయ్య,మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి తోట కోటేష్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్ సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ పాపం ప్రభుత్వానిదే

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం లోని ధర్మవరం బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ పాపం ప్రభుత్వానిదేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు.ఈ ఘటనపై నిరసనగా శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.విద్యార్థులపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఘోరమని కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచినా విద్యార్థుల సంక్షేమంపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి 110 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు.అయినప్పటికీ ప్రభుత్వం సమీక్షలు చేయక పోవడం సిగ్గుచేటని అన్నారు. హాస్టళ్లలో చదివే విద్యార్థులు ఎక్కువగా మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారని,వారి తల్లిదండ్రులు ఆశతో పంపిస్తే పిల్లల ప్రాణాలపై ఇలాంటి నిర్లక్ష్యం చూపడం దారుణమని విమర్శించారు. హాస్టల్‌లలో జరుగుతున్న వ్యవస్థలపై విచారణ జరిపి,బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె.అప్రోచ్,హరీష్,సాయి,ఆదిత్య,రామ్, వరుణ్, జస్వంత్, అనీష్,సాయి తేజ,విష్ణు,రిశ్విత్, అభినయ్,విక్రం,సిద్ధార్థ శ్రీశేషం, లవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ పోటీల్లో రాణించిన సైనిక్ స్కూల్ విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ రాష్ట్ర ఎస్ జి ఎఫ్ అండర్ -19 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు కరీంనగర్‌లో జరిగగా చొప్పదండి మండలం రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల /కళాశాల విద్యార్థులు పాల్గొని పతకాలు గెలచుకొన్నారు. కె. హెూమ్ రాజ్ 400 మీ రన్నింగ్ గోల్డ్ మెడల్,జె. అచల్ సిల్వర్ మెడల్, జి.గణేష్ లాంగ్ జంప్, గోల్డ్ మెడల్, 100 మీ రన్నింగ్, సిల్వర్ మెడల్, జె. రోషన్ రన్నింగ్ 300మీ సిల్వర్ మెడల్ గెల్చుకొన్నారు.ఈ విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.విజేతలైన విద్యార్థులను,సుమన్ పీఈటీ లను పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త,ప్రిన్సిపాల్ వి. లింగయ్య, శ్రీనివాస్ ఎస్వీపీ, ప్రమోద్ రాజు జెవీపీలు అభినందించారు.

## గుండెపోటుతో నముండ్ల ఉమ మృతి

**సూర్య, రామడుగు**



రామడుగు మండల ప్రజా క్రాంతి రిపోర్టర్ నముండ్ల రమేష్ సతీమణి ఉమగుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఉమ మృతి చెంద డంతో భర్త రమేష్ కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. శనివారం గోపాల్ రావు పేట గ్రామంలో అంత్యక్రియలను నిర్వహించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఉద్యాన పంటలలో యాజమాన్య పద్ధతులను పాటించాలి

**- ఉద్యాన శాస్త్రవేత్త భాస్కర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

నవంబర్ మాసంలో ఉద్యాన పంటలలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డా. భీమిశెట్టి భాస్కర్ రావు తెలిపారు. వంగలో మొవ్వు మరియు కాయ తొలిచే పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, కూరగాయ నారుమడులలో రసం పీల్చే పురుగుల నివారణకు 2 మిల్లి లీటర్ల ఫిప్రోనిల్ లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ పంటను ఆశించు రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు అమర్చాలని, 2 మిల్లీలీటర్ల ఫిప్రోనిల్ అనే మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, రబీ పంటగా ఉల్లినారు ప్రధాన



పొలంలో నాటుటకు అనువైన సమయం అని, చామగడ్డ పంటను ఆశించు పేను బంక నివారణకు 2 మిల్లీలీటర్ల ఫిప్రోనిల్ అనే మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, కంద పంటలో కోతకు నెల రోజుల ముందు 5 గ్రాముల సల్ఫేట్ ఆఫ్ పొటాష్ ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, జామ తోటలో నీటిని ఇవ్వడం ఆపాలి, పిండి పురుగు నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్ అనే మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, జామ పంటను ఆశించు టీ దోమ మరియు గజ్జి తెగులు నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 2 మిల్లి లీటర్ల లేమ్డా సహిలోత్రిన్ అనే మందును ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, బత్తాయి మరియు నిమ్మలో పిందెలు రాలకుండా అరికట్టేందుకు 1 మిల్లీలీటర్ ప్లానోఫిక్స్ అనే మందును 4.5 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని, బంతి పంటలో 3 గ్రాముల పొటాషియం నైట్రేట్ ను లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని, 5 గ్రాముల సూక్ష్మ పోషక మిశ్రమమును లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన పువ్వు పరిమాణం పెరుగుతుందని, చామంతి పంటలో 5 గ్రాముల సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయడం వల్ల పువ్వు నాణ్యత బాగుంటుందని, మల్లెతోటల్లో నీరు ఇవ్వడం ఆపి కత్తిరింపులు చేపట్టాలని సూచించారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**సూర్య మల్యాల:**



మండలంలోని లంబాడి పల్లి తాటిపల్లి గ్రామాల లో ఐకేపి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన వరిధాన్యం తీసుకువచ్చి నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్ధతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి తహసీల్దారు వసంత, ఆర్ ఐ రాణి, ఏపియం దేవరాజ్, తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు శనిగారపు తిరుపతి మ్యాక లక్ష్మణ్ ముత్యాల నరసింహారెడ్డి బత్తిని మనోజ్ కాంతి గౌడ్ సిసీ గంగారాజం, ఏఈవో శ్రీనివాస్ రెడ్డి, వివోఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఐకేపీ ఏపీఎం నరహరి**

**సూర్య, రాయికల్**



గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ రాయికల్ ఐకేపీ ఏపీఎం పోతు నరహరి అన్నారు. రాయికల్ మండలంలోని తాట్లవాయి ఆల్యా నాయక్ తండ గ్రామాలలో సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు.ప్రభుత్వం సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని,రైతులు వడ్లను ఆరబెట్టి 17 శాతం కంటే తేమ తక్కువగా ఉంటే తూకం చేయడం జరుగుతుందని,నిబంధనల ప్రకారం,క్రమ పద్ధతిలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.గ్రేడ్1 రకం ధాన్యం కు 2389,కామన్ గ్రేడ్ బి రకం 2369 మద్దతు ధర కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ధాన్యం తడవకుండా టర్పాలిన్ లు ఉపయోగించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిధవర్ పద్మయ్య,సి సి సుజాత, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతి నిధులు,మహిళా సంఘం సభ్యులు,రైతులు పాల్గొన్నారు

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు, హెూమాలు..

## - ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహా ప్రతిష్ట వేడుకలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్ట సమీపంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. ఉదయం నుండి మంగళ తోరణములు మంగళ వాయిద్య ప్రభాతభేరి గోపూజ తీర్థనయనం, మహాగణపతి పూజ, పుణ్యహవాచన, పంచ గవ్య ప్రాశన, రక్షాబంధన వాస్తు పూజ లఘు వాస్తు హెూమము యాగశాల చతుర్వార పూజ ప్రవేశము బ్రహ్మకులచే స్థాపన అఖండ స్థాపన ప్రధాన కలశ దేవతా వాహన అర్చనలు పంచామృత స్వపనములు, అగ్ని ప్రతిష్ట గణపతి హెూమము మూర్తి హెూమములు మహా నైవేద్యము మంత్రపుష్ప మంగళ నీరాజనములు నవగ్రహ క్షేత్రపాలక వాస్తు విగ్రహమూర్తులకు జలాధివాసము సర్వదేవత హవనములు మూర్తి హెూమములు, మహా నైవేద్య మంత్రపుష్ప మంగళ నిరాజనములు తీర్థ ప్రసాద వితరణ నిత్యబలిహరణ తదితర పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో





నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట వేద పండితులు ఎస్ చంద్రమౌళి గురు స్వామి, చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురు స్వామి, వెల్గటూర్ ప్రసాదచార్య సిద్ధాంతి, కందుకూరి ఈశ్వర చార్యులు తదితరులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అయ్యప్ప సేవా సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మండలంలోని ఆయా గ్రామాల భక్తులు, మహిళలు, అయ్యప్ప స్వామి మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఆర్జీ-3లో 28.85 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

## -139 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత

**-ఇంచార్జి జిఎం చిట్టా**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లో ఏప్రిల్ నుంచి అక్టోబర్-31వ తేదీ వరకు ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను ఇంచార్జి జీఎం చిట్టా వెంకటరమణ వెల్లడించారు. ఆర్జీ-3 డివిజన్ లోని ఓసీపీ-1, ఓసీపీ-2 లో 35.20 లక్షల టన్నులకు 28.85 లక్షల టన్నుల తో 82 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించారు. 157.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీకి గాను 139.26 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తో 88 శాతం మట్టి తొలగించారు. ఓసీపీ-1 సిహెచ్ పి ద్వారా 37.14 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశారు. అక్టోబర్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.72 లక్షల టన్నులు అనగా 65 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 11.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 21.64 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 188 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.93 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ అక్టోబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.51 లక్షల టన్నులు అనగా 47 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.20 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షాలకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య, రాయికల్**

ప్రధాని నరేంద్ర మోడీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాయికల్ మండల బీజేపీ నాయకులు శనివారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు అసహ్యం అని,రేవంత్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర్మ మల్లారెడ్డి,మండల అధ్యక్షులు ఆకుల మహేష్,మండల ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, కునార భూమేష్, ఉపాధ్యక్షుడు వట్టిమల శ్రీనివాస్, సంకోజి మహేష్,శ్రీకాంత్ రెడ్డి,దిండిగాల రాజేష్,కంటె భూమేష్,సామల్ల సతీష్,మహేష్,రవి,కిరణ్, యువమోర్చా,సీనియర్ నాయకులు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ నరేష్

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామంలో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.గత 15 రోజులుగా మండలంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమానికి సంబంధించిన రికార్డు లను పరిశీలించారు.పశువులలో వచ్చే సీజ నల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహనా కల్పించారు.300 లకి పైగా పశువులకి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవీందర్, స్టాఫ్ VLO రవీందర్,LSA రాజశ్రీ, రవి, శ్రీకాంత్, నిశాంత్, రమేష్,నర్సయ్య పాల్గొన్నారు.

# సహకార సంఘం అధ్వర్యంలో కొనుగోలు కేంద్రంలు ప్రారంభం

**సూర్య ,రాయికల్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భూపతిపూర్ ఆధ్వర్యంలో భూపతిపూర్,వడ్డే లింగాపూర్,బోర్నపల్లి, ధర్మాజీపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యము ధర గ్రేడు ఏ రూ.2389/-,సాధారణం రూ2369 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని,సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య,డైరెక్టర్ లు కొమ్ము గంగరాజం,నేతుల లక్ష్మీ నారాయణ,పాల్త్య రమణ, కొసరి మహేష్,ఏ.ఈ.ఓ నరేష్,సెక్రెటరీ చంద్ర శేఖర్,మాజీ ప్రజా ప్రతినిధులు మంగళరపు లక్ష్మీనారాయణ,రైతు సోదరులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

**సూర్య ఎండపల్లి**



మండలంలో పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్ తన క్లస్టర్ పరిధిలో గల ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ సానబండ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించడం జరిగింది సుమారు గా 150-200 ఎకరాల వరకు నష్టం జరిగినట్టు నిర్ధారించారు, వీరి వెంట రైతులు ప్రజా ప్రతినిధులు, బాలసాని మల్లేశం, గంధం లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి

**- బ్రిడ్జిల నిర్మాణంచేసి,చెడిపోయిన రోడ్లుకు తక్షణమే మరమ్మతులు చేయాలి**

**- సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో శనివారం దెబ్బతిన్న వరి పంటలను మరియు రోడ్లను, లో లెవెల్ బ్రిడ్జిలను సిపిఐ నాయకులతో కలిసి చాడ వెంకటరెడ్డి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి నేలమట్టమయి దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కనీసం ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని రైతులకు భరోసాగా ప్రభుత్వం ఇవ్వాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాట వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు పడడం మూలంగా రైతుల పంటలకు అపారమైన నష్టం వాటిలిందని, కోతకచ్చిన వరి పంటలు పూర్తిగా నీలమట్టం అయ్యాయని, వరి



కోసి వడ్లు కుప్పలు చేసిన ఆరబోసిన రైతుల ధాన్యాలు పూర్తిగా తడిచిపోయి కొట్టుకపోయి తీవ్రంగా నష్టపోయారని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రైతులు పంటలు పండిస్తే ప్రకృతి వైపరీత్యం వల్ల వారికి తీవ్రమైన నష్టం వాటిలిందని, కోతకచ్చిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు తప్ప ఏమీ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఉందని, తక్షణమే సంబంధిత అధికారులచే క్షేత్ర స్థాయిలో సర్వే చేయించి అంచనాల నివేదికను ప్రభుత్వానికి అందించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణమే రైతులకు అందించి వారికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని వెంకటరెడ్డి కోరారు.పంటలు, బ్రిడ్జీలు,రోడ్లు పరిశీలించిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య,మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య, సిపిఐ పెద్దమ్మపల్లి శాఖ కార్యదర్శి నీల వెంకన్న,నాయకులు తమ్మిశెట్టి రవీందర్, విలాసాగరం అంజయ్య,రాచర్ల రంగయ్య, బోయిని రాజు, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి చెంచల రవితదితరులు ఉన్నారు.

# అధైర్యపడొద్దు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

**- అతివృష్టితో రైతులు నష్టపోతే ముసలి కన్నీరు కారుస్తూ రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్, బీ జే పి,నాయకులు**

**- కొనుగోలు సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్**

**చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి చేతికి రావలసిన పంటలను రైతులు నష్టపోతే వారిని ఓదార్చాల్సింది పోయి ముసలి కన్నీరు కారుస్తూ బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిన్నమూల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ధ్వజమెత్తారు.శనివారం చిగురుమామిడి మండలం చిన్న మూల్కనూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ,నష్టపోయిన వరిమీడియా పంటలను సందర్శించిన అనంతరం పూదరి వేణుగోపాల్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు..వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని,సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాల ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.



అధికారులతో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో సర్వేలు చేయించి బాధిత రైతులను గుర్తించి ఎకరాకు 10వేల రూపాయలు,మృతుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేషియా, పొలంలో ఇసుక మేటలను తొలగించేందుకు ఎకరాకు లక్ష రూపాయలు, ఇండ్లు మునిగిపోయిన వారికి 15వేలు, గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిం చారని గుర్తు చేశారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను ఆదుకు నేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు తన వంతు కృషి చేస్తున్నారని చెప్పారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇబ్బందుల్లో ఉన్న రైతుల వద్దకు వచ్చి రాజకీయం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులు వడగండ్ల వర్షాలతో నష్టపోతే ఒక్క రూపాయి కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గజ్జేల రాములు,అందే సురేష్, నాయకులు పైడిపల్లి సతీష్,జిల్లెల శ్రీనివాస్,దొబ్బల మధు,తదితరులు ఉన్నారు.

# తక్షణమే రైతులకు నష్టపరిహారాన్ని అందించాలి

**- బీసీ మంత్రులై ఉండి రైతులకు భరోసా కల్పించడంలో విఫలం**

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,అధికార యంత్రాంగంలో కదలిక రాకపోతే ఉపేక్షించం**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి రాష్ట్రంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్, కేంద్రంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇద్దరూ మంత్రులు ఉండి చిగురుమామిడి మండలంలో తుఫానుకు నష్టపోయిన రైతులు కన్నీళ్లు పెడుతుంటే వారికి భరోసా ఇచ్చి ఆదుకోవడంలో విఫలమయ్యారని చిగురుమామిడి బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు. శనివారం చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, ఉల్లంపల్లి గ్రామాల్లో తుఫాను వలన నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతులకు 30, వేల రూపాయల పరిహారాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాము ఎంతగానో నష్టపోయామని కన్నీటి పర్యంతమయ్యారు.వారిని ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని మంజూరు చేయడానికి క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి నివేదికలు తయారు చేయాలని చెప్పినప్పటికీ చిగురుమామిడి మండలంలో ఏ ఒక్క అధికారి కూడా రైతుల వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లిన దాఖలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిస్థితి ఈ విధంగానే కొనసాగితే



ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కేంద్ర హెూంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ చిగురుమామిడి మండలంలో రైతుల వద్దకు ఎందుకు రావడం లేదో చెప్పాలన్నారు. ఓట్ల కోసమైతే వస్తారా అని ప్రశ్నించారు??? నష్టపరిహారాన్ని మంజూరు చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పేనుకుల తిరుపతి, సాగర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కత్తుల రమేష్, మిట్టపల్లి మల్లేశం, తోట శ్రీనివాస్, గంప నాగరాజు, మామిడి వెంకటయ్య, పెండల సదానందం, రావుల వెంకటయ్య, జనవేని సమ్మయ్య, కానవేని ఓదయ్య, కొత్త బాలయ్య, కోలా చంద్రయ్య, వెంకవ్వ, కొత్త తిరుపతి, కొండ మల్లికార్జున్, కానవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతుకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవా లని, బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్ ధార్ ను,కలిసి వినతి పత్రం అంద జేసిన బీజేపీ నాయకులు, విలేకర్ల తో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మండలం లోని గ్రామాల లో పంట నష్ట పోయిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించా లని వర్షంలో తడిసి నల్లబడిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని బారి వర్షాలకు పాడి ఆవులు చనిపోయిన కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని ,రైతులకు ఒక్కో ఎకరాకు దాధాపు ముప్పై వేల వరకు నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్ మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ కంది శంకర్ పడాల శ్రీనివాస్ పెందోట రఘునాథ్ చరీ నడిగొట్టు కిరణ్ దొంత కర్ణకర్ సిద్దెంకి అనిల్ నిమ్మ రమాకాంత్ రెడ్డి పెరల రవీందర్ వరికోలు మల్లేశం పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను
# రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**-బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు డిమాండ్**

**సూర్య జమ్మికుంట**

ఇటీవల మొంథా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జమ్మికుంట పట్టణ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా నాయకుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మొంతా తుఫాన్ వల్ల అకాల వర్షాలకు జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట, కేశవపురం, ధర్మారం, రామన్నపల్లె పరిసర గ్రామాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు నీట మునిగి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు మూప్పై వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తడిసిన వరి ధాన్యాన్ని తాలు తేమ లేకుండా కొనుగోలు చేయాలని, వరి, పత్తి, మక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తడిసిన వడ్ల ధాన్యాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట తహశీల్దార్ నల్లా వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారుఈకార్యక్రమంలో బచ్చు శివ కుమార్, అప్పం మధు, కైలాస కొటి గణేష్, ఇటుకాల స్వరూప, బూరుగుపల్లి రాము, శ్రీవర్తి ప్రవీణ్, యాంసాని సమ్మయ్య,కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, ఆకుల పోచయ్య, ఆకుల తిరుపతి, మ్యాదరి శంకర్, రోషన్, సిరియాల విజయ్ పాల్గొన్నారు

## ముందస్తు వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

**సూర్య,రాయికల్**

ముందస్తు షుగర్ వ్యాధి నిర్ధార ణతో ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. శనివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణం లోని శివాజీ విగ్రహం వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 250 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 57 మంది షుగర్ వ్యాధిని వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కెం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్,వాసం ప్రసాద్,కాటిపెల్లి రాంరెడ్డి,కటకం కళ్యాణ్,బొమ్మ కంటి నవీన్,పారిపెల్లి శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,ప్రణయ్,గ్రామీణ వైద్యులు వాసం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## NSS ఆధ్వర్యంలో నషా ముక్తి భారత్ అభియాన్ రంగోలి

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశా లలో జాతీయ సేవా పథకం (NSS) ఆధ్వర్యంలో " నశా ముక్త్ భారత్ అభియాన్" ఏర్పాటుచేసి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకు న్న సందర్భాన్ని పురస్కరించుకుని రంగోలి పోటీలు నిర్వహించబడింది జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కల్పించడం మరియు ఆరోగ్యకరమైన, వ్యసన రహి త జీవన శైలిని ప్రోత్స హించడం లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు.